నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 24-11-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 90 | పేజీలు:4 | వెల: రూ.1/-

మరో అల్పపీడనం.. మళ్లీ ఆ నాలుగు జిల్లాలే టార్గెట్!

హైదరాబాద్ , నవంబర్ 23:బంగాళాఖాతంలో వరుసగా ఏర్పడుతున్న అల్పపీడనాలతో దక్షిణ కోస్తా జిల్లాలు భారీగా ఎఫెక్ట్ అవుతున్నాయి. మరో అల్పపీడనం ఏర్పడుతోందని, రాగల అయిదు రోజుల్లో భారీ వర్షాలుంటాయని వాతావరణ కేంద్రం తెలిపింది. మొన్న తమిళనాడు వద్ద వాయుగుండం తీరం దాటిన తర్వాత అనంతపురం, చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది.ఈసారి కూడా నెల్లూరు, కడప, ప్రకాశం, చిత్తూరు జిల్లాలపైనే తీవ్ర స్థాయిలో ప్రభావం ఉంటుందని, ఈ నెల 27 నుంచి ఆ నాలుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తాజా నివేదికలో అధికారులు పేర్కొన్నారు. అనంతపురం జిల్లాతో పాటు గుంటూరు, కృష్ణా జిల్లాల తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఇప్పటికే నెల్లూరు, కడప, చిత్తూరు, ప్రకాశం జిల్లాలు వరద ప్రభావంతో తల్లడిల్లాయి. తాజాగా అతి భారీ వర్ష సూచన రావడంతో ఆందోళన వ్యక్తమవుతోంది.

స్థానిక సంస్థల ఎన్నికలు.. నామినేషన్ దాఖలు చేసిన కల్వకుంట్ల కవిత

నిజామాబాద్,నవంబర్ 23:నిజామాబాద్ ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కల్వకుంట్ల కవిత నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నిజామాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. కవిత వెంట మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

కవిత గెలుపు లాంఛనమే..

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో 824 ఓటర్లకు గాను 84 శాతం మేర బలంతో టీఆర్ఎస్ పార్టీ గెలుపు సునాయాసంగా మారింది. స్థానిక సంస్థల పోరులో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బలం లేకపోవడంతో పోటీకి వెనుకడుగు వేసినట్లుగా తెలుస్తోంది.

ఇప్పటికే బీజేపీ నుంచి పోటీ చేసేందుకు ఎవరు సుముఖత వ్యక్తం చేయకపోవడంతో బీజేపీ నుంచి నామినేషన్లు దాఖలయ్యే అవకాశాలు కనిపించడం లేదు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ సైతం ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్టు నిజామాబాద్‌లో కాంగ్రెస్ నేతలు కొద్ది సేపటి క్రితం ప్రకటించారు. ఈ క్రమంలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కవిత గెలుపు లాంఛనప్రాయం కానున్నది.

కరోనా నుంచి కోలుకున్న ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్

అమరావతి, నవంబర్ 23: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కరోనా నుంచి సంపూర్ణంగా కోలుకున్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో ఆంధ్రప్రదేశ్ చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.

గన్నవరం నుంచి నేరుగా విజయవాడ రాజ్‌భవన్‌కు వెళ్లారు. ఈ నెల 16న గవర్నర్‌కు కోవిడ్ లక్షణాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించిన విషయం తెలిసిందే.

కర్ణాటక సీఎంతో మాట్లాడిన ప్రధాని మోడీ..ఇళ్లు కూలిన వారికి లక్ష పరిహారం..

న్యూఢిల్లీ, నవంబర్ 23:ప్రధాని నరేంద్ర మోడీ కర్ణాటక సీఎం బసవరాజ్ బొమ్మైతో మాట్లాడారు కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో రానున్న 48 గంటలపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాగల 24 గంటల్లో కొన్ని ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నెల ప్రారంభం నుంచి కర్ణాటక వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మొత్తం 24 మంది ప్రాణాలు కోల్పోయారు.

ఐదు హెక్టార్లకు పైగా భూమిలో పంట నష్టం జరిగింది. 191 పశువులు మృత్యువాత పడ్డాయని సీఎంఓ ఒక ప్రకటనలో తెలిపింది. నవంబర్ ఒకటి నుంచి ఇప్పటి వరకు అధికార యంత్రాంగం అంచనా వేసిన ప్రకారం 658 ఇళ్లు పూర్తిగా, 8,495 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని కర్ణాటక విపత్తు నిర్వహణ అథారిటీ అధికారులు వెల్లడించారు. ఇళ్లు కూలిన వారికి లక్ష రూపాయల పరిహారం ఇస్తామని సీఎం బసవరాజ్ బొమ్మై ప్రకటించారు. కర్ణాటక ప్రభుత్వం రోడ్లు, వంతెనల కోసం రూ. 500 కోట్లు విడుదల చేశారు. నగరం చుట్టూ అత్యవసర రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేసింది.

వరకట్న వేధింపులు తాళలేక లా విద్యార్థిని ఆత్మహత్య

కొచ్చి, నవంబర్ 23:: వరకట్న వేధింపులు ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. భర్త, అత్తమామల వేధింపులు భరించలేక ఓ లా విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. కేరళ రాష్ట్రం ఎర్నాకుళం జిల్లా అళువాలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. అళువా ఏరియాకు చెందిన మౌఫియా పర్వీన్ (21) అత్తవారింట్లో ఉంటూ ఎల్ఎల్‌బీ చదువుతున్నది. అయితే గత కొన్ని రోజులుగా భర్త, అత్తమామలు ఆమెను అదనపు కట్నం కోసం వేధించడం మొదలుపెట్టారు.

దాంతో పర్వీన్ ఇప్పటికే జాతీయ మహిళా కమిషన్‌కు, కేరళ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. అదేవిధంగా ఈ నెల 11న స్థానిక పోలీసులకు కూడా కంప్లెయింట్ ఇచ్చింది. అయినా, అత్తింటివారి వరకట్న వేధింపులు తగ్గకపోవడంతో మనస్తాపానికి గురై ఇవాళ ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

మృతురాలి నుంచి ఓ సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. భర్త, అత్తమామలు తనను వరకట్నం కోసం వేధిస్తున్నారని, ఈ విషయమై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడని పర్వీన్ తన సూసైడ్ నోట్‌లో రాసింది. కాగా, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం నివేదిక అధారంగా తదుపరి దర్యాప్తు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

ఈఎస్ఐ స్కామ్‌లో రూ.144 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసిన ఈడీ

హైదరాబాద్ , నవంబర్ 23: ఈఎస్ఐ ఆస్పత్రి స్కామ్‌లో ఈడీ దూకుడు కనబరుస్తోంది. మనీలాండరింగ్ కింద రూ.144 కోట్ల ఆస్తులను అటాచ్ చేసింది. ఐఎంఎస్ డైరెక్టర్‌తోపాటు పలువురు అధికారుల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. అప్పటి ఐఎంఎస్ డైరెక్టర్ దేవికారాణి, పద్మ, నాగమణి, శ్రీహరిబాబు, రాజేశ్వర్ రెడ్డి తదితరుల ఆస్తులు ఈ జాబితాలో ఉన్నాయి.దేవికారాణికి సంబంధించి మొత్తం రూ.6.50 కోట్ల విలువైన ఆస్తులను ఫ్రీజ్ చేసింది. తెలంగాణ, ఏపీ, బెంగళూరు, నోయిడాలో ఉన్న ఆస్తులను ఈడీ అధికారులు జప్తు చేశారు.తెలంగాణ ఏసీబీ నమోదు చేసిన 8 ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ కేసులో విచారణ ప్రారంభించింది. ఈ స్కామ్ వల్ల తెలంగాణ ప్రభుత్వానికి రూ.211 కోట్లపైగా నష్టం వాటిల్లినట్లు అంచనా.

రైతుల శ్రేయస్సుకు కేసీఆర్ ప్రభుత్వం ఎనలేని కృషి : ఎమ్మెల్యే వివేకానంద్

హైదరాబాద్ , నవంబర్ 23:రైతుల శ్రేయస్సు కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ? రాజకీయ లబ్ధిపొందాలనే దురుద్దేశంతో రైతు బీమాపై బీజేపీ నేతలు చేస్తున్న అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్నకు ఎలాంటి కష్టం రాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగంలో దేశంలో మరెక్కడా లేని విధంగా పలు సంస్కరణలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. రైతన్న అకాల మరణం చెందితే ఆ కుటుంబం ఇబ్బందులు పడకుండా ఆసరాగా నిలిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా రైతు బీమా పథకాన్ని సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా తమ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుంటే ఓర్వలేక బీజేపీ నేతలు కుట్రలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. దేశంలో ఏ రాష్ట్రంలో రైతులకు చేయని మేలు సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతుంటే మతతత్వ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని ఘాటుగా విమర్శించారు.

రైతు బంధు ఆపేస్తారు.. రైతులకు నిజంగా రైతు భీమా ఇవ్వడం లేదు అంటూ టీఆర్ఎస్ ప్రభుత్వంపై అజ్ఞానుల్లా బీజేపీ నేతలు చేసే ఆరోపణలను ఎమ్మెల్యే కేపి వివేకానంద్ తీవ్రంగా ఖండించారు. వాస్తవాలు తెలుసుకోకుండా విమర్శలు చేయడం వారి అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలపై ప్రతిపక్షాలు ముందు లోతుగా అధ్యయనం చేసి మాట్లాడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 నియోజకవర్గాల్లో ప్రభుత్వం రైతు బీమా పథకం ఎంత మందికి ఇస్తుందో వివరాలను ఎమ్మెల్యే తెలిపారు. 2018 ? 2019లో 17,641 మంది మరణించిన రైతు కుటుంబాలకు రూ.882.05 కోట్లు, 2019 ? 2020లో 18,912 మంది మరణించిన రైతు కుటుంబాలకు రూ.945.6 కోట్లు, 2020 ? 2021లో 27,701 మంది మరణించిన రైతు కుటుంబాలకు రూ.1385.05 కోట్లు, 2021 ? 2022లో 3,766 మంది మరణించిన రైతు కుటుంబాలకు రూ.188.3 కోట్లు, మొత్తం 68,020 కుటుంబాలకు రూ.3,401.00 కోట్ల రైతు భీమా ఇచ్చిన ఏకైక పార్టీ టీఆర్ఎస్ అని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ స్పష్టం చేశారు.

తన నియోజకవర్గమైన కుత్బుల్లాపూర్ పరిధిలోని 33 మంది మరణించిన రైతు కుటుంబాలకు రూ.1.65 (కోటి అరవై ఐదు లక్షలు) రైతు భీమా ప్రభుత్వం ఇచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనుక్షణం రాష్ట్ర ప్రగతి కోసం, ప్రజా సంక్షేమం కోసం పరితపిస్తూ ప్రవేశపెడుతున్న పథకాలపై విపక్షాలు ఇప్పటికైనా కళ్ళు తెరచుకొని విమర్శలు, అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని ఎమ్మెల్యే కేపి వివేకానంద్ హితవు పలికారు.

యమునా ఎక్స్‌ప్రెస్‌వే పేరు.. 'అటల్ బిహారీ వాజ్‌పేయి ఎక్స్‌ప్రెస్‌వే 'గా మార్పు!

లక్నో, నవంబర్ 23:: యూపీలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం యమునా ఎక్స్‌ప్రెస్‌వే పేరును మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఎక్స్‌ప్రెస్‌వేగా మార్పు చేయనున్నట్లు సమాచారం. ఈ నెల 25న ప్రధాని నరేంద్ర మోదీ జేవార్‌లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన చేసే సమయంలో పేరు మార్పుపై ప్రకటన చేసే అవకాశం ఉన్నది. ఆరు లైన్ల 165 కిలోమీటర్ల పొడవైన యమునా ఎక్స్‌ప్రెస్ హైవే గౌతమ్‌బుద్ధనగర్ జిల్లాలోని గ్రేటర్ నోయిడాను ఆగ్రాతో కలుపుతున్నది. ఈ హైవే దేశంలోనే మూడో అతిపెద్ద పొడవైంది. ఈ ఎక్స్‌ప్రెస్‌వే ఆగ్రా–లక్నో ఎక్స్‌ప్రెస్‌వే, ఈస్టర్న్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వేతో అనుసంధానించారు.

దేశానికి మూడుసార్లు ప్రధానిగా సేవలందించిన అటల్ బిహారీ వాజ్‌పేయి అందరి నుంచి మన్ననలు అందుకున్నారు. ఆయన జ్ఞాపకార్థం ఈ హైవేకు పేరు పెట్టాలని యూపీ సీఎం భావిస్తున్నారు. నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయానికి గురువారం ప్రధాని శంకుస్థాపన చేయనుండగా.. దీంతో ఐదు అంతర్జాతీయ విమానాశ్రయాలున్న ఏకైక రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ నిలువనున్నది. ఇంతకు ముందు యూపీ ప్రభుత్వం 2018లో లక్నోలోని ఏకనా అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం పేరును 'భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం'గా మార్చింది.

మెదక్ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ల పర్వం..!

మెదక్, నవంబర్ 23 (నేటినిజం ప్రతినిధి) మెదక్ స్థానిక సంస్థల నియోజక వర్గం నుండి తెలంగాణ శాసన మండలి సభ్యుని ఎన్నికకు నామినేషన్ల చివరి రోజైన మంగళవారం నాడు ఏడు నామినేషన్లు ధాఖలు అయ్యాయి. గజ్వేల్ నియోజక వర్గానికి చెందిన ఒంటెరి యాదవ రెడ్డి టి. ఆర్. ఎస్. పార్టీ నుండి రెండు నామినేషన్ ధాఖలు చేయగా, సంగారెడ్డి నియోజక వర్గానికి చెందిన టి. నిర్మల కాంగ్రెస్ అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్లు ధాఖలు చేశారు. కాగా దుబ్బాక నియోజక వర్గానికి చెందిన మట్ట మల్లా రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా రెండు నామినేషన్లు, సంగారెడ్డి నియోజక వర్గానికి చెందిన బోయిని విజయలక్ష్మి స్వతంత్ర అభ్యర్థిగా మరో నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హరీష్ కు ధాఖలు చేశారు. నామినేషన్లు ప్రారంభమైన 16 నుండి నేటి వరకు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి మొత్తం ఏడు మంది అభ్యర్థులు (13) నామినేషన్లు ధాఖలు చేశారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు.. కానీ, మాకొద్దు : కేజ్రీవాల్

న్యూఢిల్లీ, నవంబర్ 23: పంజాబ్‌కు చెందిన 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆమ్ ఆద్మీ పార్టీతో టచ్‌లో ఉన్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి అన్నారు. అయితే, కాంగ్రెస్ చెత్తను తీసుకునేందుకు తాను ఇష్టపడడం లేదన్నారు. ఆప్ పంజాబ్ యూనిట్‌తో టచ్‌లో ఉన్న ఎమ్మెల్యేల్లో నవజ్యోత్ సింగ్ సిద్ధూ ఉన్నారా? అన్న ఆయనకు సమాధానం ఇవ్వకుండా.. చిరునవ్వులు చిందించారు. 'కాంగ్రెస్‌కు చెందిన చాలా మంది ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు. కానీ, చెత్తను తీసుకోవడం ఇష్టపడడం లేదు.వారిని పార్టీలోకి తీసుకోవడం మొదలు పెడితే ఇవాళ సాయంత్రానికి 25 మంది వచ్చి చేరుతారు. మరో ఇద్దరు ముగ్గురు ఎంపీలు వస్తారు. కానీ, నీచరాజకీయాలు చేయడం లేదు' అని ఢిల్లీ సీఎం అన్నారు. వచ్చే ఏడాది పంజాబ్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అయితే, తాను పంజాబ్‌లో సీఎం అభ్యర్థిని కాదని అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీతో పాటు శిరోమణి అకాలీధల్‌పై నిప్పులు చెరిగారు. పంజాబ్‌లో ప్రస్తుత ప్రభుత్వం ఖజానా ఖాళీ అయ్యిందని విమర్శించారు.

జమ్మూలో 25 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్న కేంద్రమంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 23: కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరీ బుధవారం జమ్మూకశ్మీర్‌లో 25 హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. దోడాలో ఆయా ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. కేంద్ర రోడ్డు రవాణా శాఖ సహాయ మంత్రి వీకే సింగ్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఎంపీ జుగల్ కిషోర్ శర్మ హాజరుకానున్నారు.

గడ్కరీ పర్యటన నేపథ్యంలో గడ్కరీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసేందుకు వీకే సింగ్ జమ్మూకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న పనులను, ఇతర ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ 144ఏ, ఎన్‌హెచ్244 పనుల ప్రస్తుత స్థితిని, జడ్‌మోర్, జోజిలా టన్నెల్ల పనుల వేగంపై ఆరా తీశారు.ఈ అలాగే జాతీయ రహదారుల హోదా పెంపునకు సంబంధించిన అంశాలపై చర్చించారు. కాశ్మీర్‌లో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను దృష్టిలో ఉంచుకుని చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలకు అదనపు ప్రాజెక్టులను మంజూరు చేయాలని రోడ్డు, భవన నిర్మాణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలేంద్రకుమార్ కేంద్ర మంత్రిని కోరారు.

గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో పాల్గొన్న ఆధ్యాత్మిక వేత్త రవిశంకర్..

న్యూఢిల్లీ, నవంబర్ 23:ప్రముఖ ఆధ్యాత్మికవేత్త,ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వ్యవస్థాపకులు రవిశంకర్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొన్నారు. హైదరాబాద్ శివారు ప్రాంతం శంకర్ పల్లిలోని మానస గంగా ఆశ్రమంలో ఉసిరి మొక్కని నాటారు. ఎంపీ సంతోష్ కుమార్ ని కొనియాడారు.మొక్కలను నాటడమనే మహోన్నతమైన కార్యంకి శ్రీకారం చుట్టడం మంచి విషయమన్నారు. భవిష్యత్ తరాలకోసం చెట్లను పెంచి ప్రకృతిని కాపా డాలనే ఆయన ఆలోచన అద్భుతమంటూ కొనియాడారు.చెట్లలో రెండు రకాలు వుంటాయని? పండ్లు ఫలాలను ఇచ్చేవి కొన్నయితే ఏపుగా పెరిగి నీడనివ్వడం, ప్రజా అవసరాల కోసం ఉపయోగపడేవి మరికొన్ని వుంటాయన్నారు. ఈ రెండురకాలు మానవాళికి ఉపయోగపడేవే. అలాంటి ఉపయోగకరమైన మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతయినా వుందన్నారు.ఈ సందర్భంగా వృక్షాలకు భారతీయ సంస్కృతిలో ఎంతటి ప్రాధాన్యత వుందో తెలియజేస్తూ వాటి గొప్పతనాన్ని తెలియజేసే "వృక్షవేదం" పుస్తకం గురించి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రతినిధి రాఘవ రవిశంకర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళా భరణం కృష్ణ మోహన్ రావు, మల్లికార్జున్ రెడ్డి, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ బాధ్యులు రాఘవతో పాటు ఆశ్రమ బాధ్యులు, ఇతర భక్తులు పాల్గొన్నారు.

24 గంటల్లో అల్పపీడనం .. తెలంగాణలో 27 వరకు వర్షాలు

హైదరాబాద్ , నవంబర్ 23:దక్షిణ బంగాళాఖాతంలో రాగల 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఈ నెల 27 వరకు తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. ఆగ్నేయ బంగాళాఖాతంలో సోమవారం ఏర్పడిన ఉపరితల ఆవర్తనం.. మంగళవారం దక్షిణ బంగాళాఖాతంలో కొనసాగుతూ సముద్ర మట్టానికి 5.8 కిలో మీటర్ల ఎత్తు వరకు వ్యాపించి ఉందని పేర్కొంది.

దీని ప్రభావంతో రాగల 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడి పశ్చిమ వాయువ్య దిశగా కదిలి శ్రీలంక, దక్షిణ తమిళనాడు తీరానికి చేరుకునే అవకాశం ఉన్నట్లు చెప్పింది. అలాగే తెలంగాణలోకి తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి కింది స్థాయి గాలులు బలంగా వీస్తున్నాయని పేర్కొన్నది. దీంతో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని, ఈశాన్య దిశ ఉపరితల గాలులు గంటకు ఆరు నుంచి పన్నెండు కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని తెలిపింది.

గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో 26 జిల్లాల్లో వర్షం కురిసిందని, అత్యధికంగా కొమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యూ), ఆదిలాబాద్ జిల్లా బోథ్ 5, వికారాబాద్ జిల్లా దోమ 3, నిర్మల్ జిల్లా సారంగపూర్ణ, కొమ్రంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం ఆసిఫాబాద్, ఖమ్మం జిల్లా సతుపల్లిలో రెండు సెంటీ మీటర్ల వర్షాపాతం నమోదైందని వివరించింది. రాష్ట్రంలో అత్యల్పంగా ఉష్ణోగ్రత సంగారెడ్డి కోహిర్‌లో 19.1, జీహెచ్ఎంసీ పరిధిలో కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 19.4 డిగ్రీలు.. అత్యధికంగా ఖమ్మం పట్టణంలో 37.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని టీఎస్ డీపీఎస్ పేర్కొన్నది.

శ్రీ పూర్ణయజ్ఞ కళాపీఠం
కిన్నెర ఆర్ట్ థియేటర్స్
ఆహ్వానం
శ్రీ ముట్నూరి యజ్ఞనారాయణశర్మ భాగవతార్‌గారి
112 జయంతి సందర్భంగా
హరికథా మహోత్సవాలు

2021 నవంబర్, బుధవారం 24 నుండి 30 వరకు ప్రతిరోజు సా॥ 6 గంటలకు
శ్రీ శృంగేరి శంకర మఠం, నల్లకుంట, హైదరాబాద్

ప్రారంభోత్సవం
బుధవారం 24 నవంబర్ 2021, సా॥ 6 గంటలకు
ముఖ్య అతిథి : శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి, గౌ॥ దేవాదాయ శాఖామాత్యులు
అధ్యక్షులు : డా॥ కె.వి. రమణ, ఐ.ఎ.ఎస్ (ర), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు
గౌరవ అతిథి : శ్రీమతి వై. అమృత, నల్లకుంట కార్పొరేటర్
శ్రీ వేదవ్యాస శ్రీ రామ భట్టార్ (అదిలాబాద్) భాగవతార్‌గారిచే
'అన్నమయ్య' హరికథాగానం

గురువారం 25 నవంబర్ 2021, సా॥ 6 గంటలకు
ముఖ్య అతిథి : శ్రీ ఆయాచితం శ్రీధర్, ఛైర్మన్, గ్రంథాలయ సంస్థలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
గౌరవ అతిథి : చారిత్రక నవలా చక్రవర్తి ఆచార్యముదిగొండ శివప్రసాద్
శ్రీమతి బి. నాగలక్ష్మి (జగిత్యాల) భాగవతారిణి గారిచే
'దక్ష యజ్ఞం' హరికథాగానం

శుక్రవారం 26 నవంబర్ 2021, సా॥ 6 గంటలకు
ముఖ్య అతిథి : డా॥ సముద్రాల వేణుగోపాలాచారి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు
గౌరవ అతిథి : శ్రీమతి కె. ఉమా రమేష్ యాదవ్, కార్పొరేటర్, కాచిగూడ
శ్రీ బి. లక్ష్మీనారాయణ (జనగాం) భాగవతార్ గారిచే
'శ్రీ బాసర సరస్వతీ క్షేత్ర మహిమ' హరికథాగానం

శనివారం 27 నవంబర్ 2021, సా॥ 6 గంటలకు
ముఖ్య అతిథి : శ్రీ మండలి బుద్ధ ప్రసాద్, పూర్వ ఉపసభాపతి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ
విశిష్ట అతిథి : శ్రీ రాయసం వెంకట్రామయ్య, ఐ.ఆర్.ఎస్. (ర), పూర్వ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్
గౌరవ అతిథి : డా॥ వోలేటి పార్వతీశం, ప్రముఖ నామితీ వేత్త
శ్రీ మడమల రాంబాబు (బందరు) భాగవతార్ గారిచే
'భక్త మార్కండేయ' హరికథాగానం

ఆదివారం 28 నవంబర్ 2021, సా॥ 6 గంటలకు
ముఖ్య అతిథి : శ్రీ పి. రమణ ప్రసాద్, ప్రిన్సిపల్ చీఫ్ లీగల్ అడ్వైజర్, ఎ.సి.బి. తెలంగాణ రాష్ట్రం
గౌరవ అతిథి : శ్రీ కె. కృష్ణారావు, శాఖాధిపతి, శంకర మఠం, నల్లకుంట
శ్రీమతి కె. శారద (తాడేపల్లి గూడెం) భాగవతారిణి గారిచే
'పార్వతీ కళ్యాణం' హరికథాగానం

సోమవారం 29 నవంబర్ 2021, సా॥ 6 గంటలకు
ముఖ్య అతిథి : శ్రీ రావులపాటి సీతారామారావు, ఐ.పి.ఎస్. (ర), ప్రముఖ నామితీ వేత్త
గౌరవ అతిథి : శ్రీ జి. పల్లీశ్వర్, డైరెక్టర్, భారత్ టుడే న్యూస్ ఛానల్
శ్రీమతి జంధ్యాల కృష్ణ కుమారి (తిరుపతి) భాగవతారిణి గారిచే
'సీతా కళ్యాణం' హరికథాగానం

మంగళవారం 30 నవంబర్ 2021, సా॥ 6 గంటలకు
ముఖ్య అతిథి : శ్రీ ఎల్.వి. సుబ్రహ్మణ్యం, ఐ.ఎ.ఎస్. (ర)
పూర్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
గౌరవ అతిథి : శ్రీ యం.వి.ఎస్. ప్రసాద్, ఐ.ఎ.ఎస్ (ర)
ధర్మశాలల, శృంగేరి శంకర మఠం, శంషాబాద్
శ్రీ ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి (గుంటూరు) భాగవతార్ గారిచే
'శంకర విజయం' హరికథాగానం

డా॥ ఆర్. ప్రభాకరరావు, ఐ.పి.ఎస్. (ర) అధ్యక్షులు, కిన్నెర | ముట్నూరి కామేశ్వరరావు కార్యదర్శి, శ్రీ పూర్ణయజ్ఞ కళాపీఠం | మద్దాళి రఘురామ్ కార్యదర్శి, కిన్నెర

వాద్య సహకారం: వయోలిన్ : శ్రీ యం. శశిభూషణరావు - మృదంగం : శ్రీ ఆర్. సుధాకర్

చరిత్రలో నేటినిజం

సమయము వత్తిడి పడుచును
విడుదల పత్రికలకును - వేళ్లిడులచే
పదములు బాధించు సుభగమ
ముదిమాట్లుంగా వెలసు "సమోన్నాలేకన్" !!

(నవంబర్ 24 హిందీనటుడు అమోల్ పాలేకర్ జననం...)

-రాధశ్రీ
సెల్: 9494481210

సంపదలో అమెరికాను దాటిన చైనా

(మాక్ కిన్సే గ్లోబల్ ఇనిస్టిట్యూట్ అధ్యయనం ఆధారంగా)

గత రెండు దశాబ్దాలలో ప్రపంచ సంపద మూడు రెట్లు పెరిగిందని, మె?దటి సారి అమెరికా సంపదను దాటి చైనా అత్యంత సంపన్న దేశంగా తొలి స్థానానికి చేరిందనే ఆశ్చర్యకర విషయాన్ని జూరిచ్ మాక్ కిన్సే గ్లోబల్ ఇనిస్టిట్యూట్ అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. పలు దేశాల ఆదాయ వ్యయాలను పరిశీలించిన జూరిచ్ సంస్థ ప్రపంచ సంపదలో 60 శాతం మేరకు 10 దేశాలు మాత్రమే కలిగి ఉండడాన్ని ప్రత్యేకంగా గుర్తించారు. ప్రపంచ దేశాల మె?త్తం సంపద 2000లలో 156 ట్రిలియన్ డాలర్లు ఉండగా, 2020లో 514 ట్రిలియన్ డాలర్లకు చేరిందని పరిశోధనలు వివరిస్తున్నాయి. 2000 సంవత్సరంలో చైనా సంపద 7 ట్రిలియన్ డాలర్లు నమోదుకాగా, 2020లో 120 ట్రిలియన్ డాలర్లకు చేరడంతో 113 ట్రిలియన్ డాలర్ల వృద్ధితో అమెరికా సంపదను దాటుతూ చైనా తొలి స్థానాలకు చేరడం గమనించారు. అమెరికా సంపద 2000 నుంచి 2020 వరకు దాదాపు రెండు రెట్లు, అనగా 50 ట్రిలియన్ డాలర్లు మాత్రమే పెరగడంతో రెండవ స్థానానికి దిగడం గమనించారు.

ప్రపంచ సంపదలో అత్యధికంగా 68 శాతం వరకు రియల్ ఎస్టేట్ రూపంలోనే కనిపిస్తున్నదనే విషయం బయట పడింది. వడ్డీ రేట్లు తగ్గడంతో రియల్ ఎస్టేట్ ధరలు ఆకాశాన్ని అంటుకోవడం చూశారు. దేశాల సంపదల్లో అసమానతలు కరోనా విపత్తు అనంతరం అధికంగా పెరిగాయని, పేదలు నిరుపేదలుగా, ధనికులు అత్యంత కుబేరులుగా త్వరితగతిన మారడం గమనించారు. ఇండియా, చైనా, బ్రెజిల్, యూయస్ లాంటి దేశాల్లో 1 శాతం ధనికుల సంపద క్రమంగా పెరగడం జరిగింది. గత ఏడాదిగా ప్రపంచ కుటుంబ సంపదలు 7.4 శాతం పెరగడం గుర్తించారు. గత రెండు దశాబ్దాల్లో చైనా సంపద 113 ట్రిలియన్ డాలర్లు, అమెరికా 90 ట్రిలియన్ డాలర్లు, జర్మనీ మరియు ఫ్రాన్స్‌లు 14 ట్రిలియన్లు, యూకె/కెనడా/ఆస్ట్రేలియాలు 7 ట్రిలియన్, జపాన్/మెక్సికోలు 3 ట్రిలియన్ మరియు స్వీడెన్ 2 ట్రిలియన్ డాలర్లు పెరగడం జరిగింది. ప్రపంచ సంపదలో 35 శాతం భూమిపై, 33 శాతం గృహ/భవన నిర్మాణాలు, 11 శాతం మౌళిక వనరులు, 8 శాతం నూతన ఆవిష్కరణలు, 7 శాతం ఇతర రంగాల రూపంలో ఉన్నాయని తెలుస్తున్నది.

చైనా ఒక వైపు సంపదను అపారంగా పెంచుకోవడం, ఇరుగు పెరుగు దేశాలకు అడిగి సహాయం చేస్తూ తన అదీనంలోకి తీసుకోవడం, సరిహద్దుల్లో అస్థిరతను సృష్టించడం, పొరుగు దేశాల భూభాగాలను దురాక్రమణ చేయడం, ఆధిపత్య గర్వం తలకెక్కడం, పేద దేశాలను భయపెడుతూ స్వాధీన పరుచుతోవడం లాంటి పలు అవాంఛనీయ కదలికలతో చైనా ప్రపంచశాంతికి విఘాతం కలిగిస్తున్నదని నిపుణులు వివరిస్తున్నారు. సంపద పెంచుకోవడాన్ని అన్ని దేశాలు స్వాగతిస్తాయేగాని అక్రమ మార్గాల్లో ఆధిపత్యం చలాయించడం మాత్రం అవాంఛనీయం, ఆక్షేపనీయమని చైనా గుర్తించాలి. సంపద పెరిగితే శాంతి సమకూరదని, సమన్వయంతో ప్రపంచ దేశాలు చెందడం మాత్రమే ఆహ్వానించదగిన పరిణామమని అందరం గమనిద్దాం. ప్రపంచ దేశాలన్నీ పేదరిక కోరల్లోంచి విడివడి గౌరవప్రద స్థాయికి చేరాలని, ఆ మహాయజ్ఞంలో భారతదేశం తన సంపదను ప్రతి ఏట పెంచుకుంటూ, ధనిక దేశాల సరసన సత్వరమే చేరాలని కోరుకుందాం. భారతాన్ని సుసంపన్న ప్రపంచ కేంద్రంగా మార్చుదాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

శ్రీనగర్‌లో జీలం, తావీ వరద పునరుద్ధరణ ప్రాజెక్టుల కింద ఉప-ప్రాజెక్టులతో సహా సుమారు రూ. 165 కోట్ల అభివృద్ధి

న్యూఢిల్లీ, నవంబర్ 23:కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఈరోజు ఆరోగ్యం, విద్య, పట్టణ మౌలిక సదుపాయాలు, విపత్తు నిర్వహణకు సంబంధించిన పనులను (రూ. 130.49 కోట్లు) ప్రారంభించారు. కాశ్మీర్‌లోని బుద్గామ్‌లో కేంద్ర పాలిత (యుటి) స్థాయి ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్, జీలం మరియు తావి వరద పునరుద్ధరణ ప్రాజెక్ట్ (జెటిఎఫ్ఆర్పి) కింద స్కాడా నియంత్రణ భవనానికి శంకుస్థాపన చేశారు (రూ. 34.88 కోట్లు)

ఉప-ప్రాజెక్టులు జీలం, తావి వరద పునరుద్ధరణ ప్రాజెక్ట్ (జెటిఎఫ్ఆర్పి)లో భాగంగా ఉన్నాయి, దీనికి ప్రపంచ బ్యాంకు నుండి 250 మిలియన్ డాలర్ల రుణ సహాయం అందింది. సెప్టెంబరు 2014 నాటి వినాశకరమైన వరదల తరువాత జమ్మూ మరియు కాశ్మీర్‌లో ప్రాజెక్ట్ ప్రారంభించబడింది, ఇది అనంతనాగ్, శ్రీనగర్ మరియు పరిసర జిల్లాలలోని లోతట్టు ప్రాంతాలను తీవ్రంగా ప్రభావితం చేసింది, దీని వలన గృహాలు, జీవనోపాధి మరియు రోడ్లు మరియు వంతెనలకు అపారమైన నష్టం జరిగింది. 19.04.2016 నుండి జమ్మూ కాశ్మీర్ కోసం గౌరవనీయ ప్రధానమంత్రి అభివృద్ధి ప్యాకేజీ (పీఎండిపి)లో భాగంగా జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వంచే అమలులో ఉంది. వరదల కారణంగా అంతరాయం కలిగించిన అవసరమైన సేవలను పునరుద్ధరించడం మరియు డిజైన్ స్టాండర్డ్‌ను మెరుగుపరచడం మరియు స్థితిస్థాపకతను పెంచే పద్ధతులను రెండింటినీ ప్రాజెక్ట్ లక్ష్యంగా చేసుకుంది.

జెటిఎఫ్ఆర్పి అధిక సామాజిక ప్రభావం జమ్మూ మరియు కాశ్మీర్ ప్రభుత్వం ద్వారా కోవిడ్-19 మహమ్మారి స్పష్టానంగా కనిపించింది. దీనిలో ఆకస్మిక ఎమర్జెన్సీ రెస్పాన్స్ కాంపోనెంట్ (సిఈఆర్సి)ని సక్రియం చేయడం ద్వారా కోవిడ్ కోవిడ్-19 ప్రతిస్పందన కోసం 50 మిలియన్ డాలర్లు కేటాయించారు.వైద్య పరికరాలు రూ. 290 కోట్లు, ఆక్సిజన్ ఉత్పత్తి చేసే 30 ప్లాంట్లు మొత్తం రూ. 75 కోట్లను సేకరించడం ద్వారా మహమ్మారి వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి ఆరోగ్య మౌలిక సదుపాయాలకు ప్రోత్సాహం లభించింది.

శ్రీనగర్ లో ఆదాయపు పన్ను శాఖ కొత్త ఆఫీస్ కమ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్

న్యూఢిల్లీ, నవంబర్ 23:జమ్మూ, కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ఆదాయపు పన్ను శాఖ కొత్త ఆఫీస్-కమ్-రెసిడెన్షియల్ కాంప్లెక్స్, 'ది చినార్స్'ను కేంద్ర ఆర్థిక ఉ కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్, జమ్మూ, కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ మనోజ్ సిన్హా సమక్షంలో ప్రారంభించారు.

ఆర్థిక మంత్రిత్వ శాఖలో రెవెన్యూ శాఖ కార్యదర్శి శ్రీ తరుణ్ బజాజ్, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) చైర్మన్ శ్రీ జె.బి. మోహపాత్ర, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్, కస్టమ్స్ (సిబిఐసి) చైర్మన్ శ్రీ ఎం.అజిత్ కుమార్ కూడా పాల్గొన్నారు.

జమ్మూ, కాశ్మీర్ ప్రజలకు 'ది చినార్స్' ఆయ్కార్ భవన్,అనుబంధ సౌకర్యాలను ప్రారంభించడంలో చేసిన కృషికి శ్రీమతి సీతారామన్ కృతజ్ఞతలు తెలిపారు. జమ్మూ, కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతం (యుటి) ప్రజలకు ఈ ప్రాజెక్ట్‌ను అంకితం చేస్తూ, శ్రీనగర్‌లోని ఆదాయపు పన్ను కార్యాలయం ఈ ప్రాంత ప్రజలను ఉత్తమ పన్ను చెల్లింపుదారుల సేవలకు అనుసంధానించడానికి ఆయ్కార్ సేవా కేంద్రం ద్వారా వారి పన్ను సమస్యలకు వారధిగా పనిచేస్తుందని ఆమె అన్నారు.ఇది "భాగిదారి" అంటే ఈ ప్రాంత అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యానికి అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తుంది అని సీతారామన్ అన్నారు.

జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతం లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ మనోజ్ సిన్హా, దేశ ఆర్థికాభివృద్ధిలో పన్ను చెల్లింపుదారుల ప్రాముఖ్యతను వివరించారు. ఆదాయపు పన్ను శాఖ రిటర్న్ దాఖలు దశ నుండి వాపసు జారీ వరకు నిరంతరాయంగా ఉంటుందని అన్నారు. పన్ను చెల్లింపుదారుల విజయం ఈ ప్రాంత గొప్ప ఆర్థిక అభివృద్ధికి దారి తీస్తుందని శ్రీ సిన్హా అన్నారు. పన్ను చెల్లింపుదారులు తమ పన్నులను నిజాయితీగా చెల్లించాలని శ్రీ సిన్హా విజ్ఞప్తి చేశారు.

రెవెన్యూ కార్యదర్శి శ్రీ తరుణ్ బజాజ్ తన ప్రసంగంలో, ఖజానాకు పెరుగుతున్న జమ్మూ, కాశ్మీర్ సహకారాన్ని ఉద్ఘాటించారు, ఇది శ్రీనగర్‌లోని ఆదాయపు పన్ను ఛార్జీని శ్రీనగర్‌లోని ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయడంలో ప్రతిబింబిస్తుంది. కొత్తగా ప్రారంభించబడిన ఆదాయపు పన్ను కార్యాలయం పన్ను చెల్లింపుదారులకు సమాచారం, పరిజ్ఞానం, మార్గదర్శకత్వం అందించడానికి వేదికగా పనిచేస్తుందని, పెరిగిన ఆర్థిక కార్యకలాపాల ప్రయోజనాలను పొందేందుకు వీలు కల్పిస్తుందని శ్రీ బజాజ్ చెప్పారు.

సర్కారు స్కూల్ టీచర్లకు ఇంగ్లిష్‌లో బోధించేలా ట్రైనింగ్..

హైదరాబాద్ , నవంబర్ 23: సర్కారు బడుల్లో ఇంగ్లీష్ మీడియంలో చదివే విద్యార్థులకు టీచర్లు ఇంగ్లీష్‌లో మెరుగ్గా బోధించేలా పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది.

ఇందుకు డిసెంబర్ 6 నుంచి ఉపాధ్యాయులకు ఆంగ్లంపై ఆన్‌లైన్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. వారం రోజుల పాటు ఆంగ్లంపై ఈ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిసింది. తెలుగు మీడియం నుంచి ఇంగ్లీష్ మీడియానికి అప్‌గ్రేడ్ అయిన ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యా యులకు ముందస్తుగా శిక్షణను ఇవ్వనున్నట్లుగా తెలిసింది. అధ్యాపకులు ఇంగ్లీష్‌పై పట్టు సాధించేలా ఈ తరగతును నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు.

ఈ విద్యా సంవత్సరంలో వివిధ తరగతులకు అప్‌గ్రేడేషన్ కోసం 199 ప్రభుత్వ పాఠశాలలు దరఖాస్తు చేసుకోగా అందులో ఈనెల 22 వరకు 160 పాఠశాలలకు ఆంగ్లమాధ్యమానికి అధికా రులు అనుమతులు జారీ చేసినట్లుగా ఓ అధికారి తెలిపారు. ఇంకా 39 స్కూళ్లకు ఒకటి రెండ్రోజుల్లో ఆంగ్ల మాధ్యమానికి అనుమతు లను జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పాఠశాలల్లో పనిచేసే 1000 మంది అధ్యాప కులకు ఆంగ్లంపై మొదట శిక్షణ ఇవ్వనున్నారు. ఆ తర్వాత మిగతా పాఠశాలలకు చెందిన టీచర్లకు తర్ఫీదు ఇవ్వనున్నారని తెలిసింది.

కలిసి పనిచేయనున్న అటల్ టింకరింగ్ ల్యాబ్స్ మరియు ఎంగేజ్ విత్ సైన్స్

న్యూఢిల్లీ, నవంబర్ 23:పరస్పర సహకారంతో కలిసి పనిచేయాలని అటల్ టింకరింగ్ ల్యాబ్స్ మరియు ఎంగేజ్ విత్ సైన్స్ నిర్ణయించాయి. నీతి ఆయోగ్ ప్రాధాన్యతా కార్యక్రమంగా అమలు చేస్తున్న అటల్ ఇన్నోవేషన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా అటల్ టింకరింగ్ ల్యాబ్స్ పనిచేస్తున్నాయి . శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ పరిధిలో స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా పనిచేస్తున్న విజ్ఞాన్ ప్రసార్ ఆధ్వర్యంలో ఎంగేజ్ విత్ సైన్స్ పనిచేస్తోంది. అటల్ టింకరింగ్ ల్యాబ్స్ తో ఎంగేజ్ విత్ సైన్స్ కుదుర్చుకున్న అవగాహనను అటల్ ఇన్నోవేషన్ మిషన్ సోమవారం ప్రకటించింది.

ఈ ఒప్పందం ప్రకారం అటల్ టింకరింగ్ ల్యాబ్స్ సౌకర్యం కలిగి ఉన్న 9200 కి పైగా పాఠశాలలు ఇకపై ఎంగేజ్ విత్ సైన్స్ ఆధ్వర్యంలో పనిచేస్తాయి. పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధాన ఉపాధ్యాయులకు ఎంగేజ్ విత్ సైన్స్ కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తుంది. గణితం, సాంకేతిక, ఇంజనీరింగ్, శాస్త్ర(స్టెమ్) అంశాలపై ఈ కార్యక్రమాలు అమలు జరుగుతాయి. కార్యక్రమాలు అమలులో చూపే ప్రతిభ ఆధారంగా మార్కులు ఇచ్చి సర్టిఫికెట్లను అందజేయడం జరుగుతుంది.

మారుతున్న అవసరాలకు అనుగుణంగా పది లక్షల మంది విద్యార్థులను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అటల్ ఇన్నోవేషన్ మిషన్ 9200 పైగా పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ను నెలకొల్పింది. యువతలో ఉత్సుకత, సృజనాత్మకత మరియు ఊహాశక్తిని పెంపొందించడం, డిజైన్ మైండ్‌సెట్, కంప్యూటేషనల్ థింకింగ్, అడాప్టివ్ లెర్నింగ్, ఫిజికల్ కంప్యూటింగ్ మొదలైన రంగాల్లో నైపుణ్యాలు ఏకకాలంలో పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం అమలు జరుగుతోంది.

పనిచేసే స్థలంగా ఉండే అటల్ టింకరింగ్ ల్యాబ్స్ లో వకులు తమ ఆలోచనలకు కార్యరూపం ఇస్తూ తమంతట తాము పని చేయడానికి అవసరమైన వాతావరణం ఉంటుంది. గణితం, సాంకేతిక, ఇంజనీరింగ్, శాస్త్ర(స్టెమ్) అంశాలను అర్థం చేసుకోవడానికి అవసరమైన సాధనాలు మరియు పరికరాలతో పని చేసే అవకాశాన్ని విద్యార్థులు పొందుతారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్స్, ఎంగేజ్ విత్ సైన్స్ ల మధ్య కుదిరిన అవగాహన పట్ల అటల్ ఇన్నోవేషన్ మిషన్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ చింతన్ వైష్ణవ్ హర్షం వ్యక్తం చేశారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్, ఎంగేజ్ విత్ సైన్స్ ల మధ్య కుదిరిన అవగాహన వల్ల రెండు సంస్థలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా విధానాలను రూపొందించడానికి ఈ అవగాహన దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. గణితం, సాంకేతిక, ఇంజనీరింగ్, శాస్త్ర రంగంలో ఆవిష్కరణలు, వినూత్న అంశాలపై యువత దృష్టి సారించడానికి అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక పురోగతి. ఆవిష్కరణల సంస్కృతి పెంపొందించడంలో సమస్య-పరిష్కారంపై దృష్టి సారించి యువతకు అనుభవపూర్వక అభ్యాసం అందుబాటులోకి వస్తుందని డాక్టర్ చింతన్ వైష్ణవ్ అన్నారు.

ఇండియా సైన్స్ ఓటీటీ ఛానెల్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎంగేజ్ విత్ సైన్స్ కార్యక్రమం అమలు జరుగుతోంది. దేశ ఓటీటీ ఛానల్ అయిన ఇండియా సైన్స్‌లో గణితం, సాంకేతిక, ఇంజనీరింగ్, శాస్త్ర అంశాలకు చెందిన వీడియోలను ప్రసారం చేసి ఈ అంశాలకు ప్రాచుర్యం కల్పించాలన్న లక్ష్యంతో ఎంగేజ్ విత్ సైన్స్ పనిచేస్తోంది. ఎంగేజ్ విత్ సైన్స్ తో కలిసి ఇప్పటికే దేశంలో 10,000 పైగా పాఠశాలలు పనిచేస్తున్నాయి. విద్యార్థులు, అధ్యాపకులు, ప్రధాన అధ్యాపకులకు సంబంధించిన కార్యక్రమాలను ఎంగేజ్ విత్ సైన్స్ ప్రసారం చేస్తోంది. ఎంగేజ్ విత్ సైన్స్ కార్యక్రమాలు ప్రస్తుతం హిందీ, ఆంగ్ల భాషల్లో అందుబాటులో ఉన్నాయి. ఇతర భారతీయ భాషల్లో కూడా కార్యక్రమాలను ప్రసారం చేసే అంశాన్ని ఎంగేజ్ విత్ సైన్స్ పరిశీలిస్తోంది.

ఈ సందర్భంగా మాట్లాడిన విజ్ఞాన్ ప్రసార్ డైరెక్టర్ డాక్టర్ నకుల్ పరాశర్ గణితం, సాంకేతిక, ఇంజనీరింగ్, శాస్త్ర అంశాలను అభ్యసిస్తున్న వారి మధ్య తరచు సమావేశాలు జరగాల్సి ఉంటుందని అన్నారు. ఇండియా సైన్స్ఓటీటీ దీనిని అందుబాటులోకి తెస్తుందని అన్నారు. భారతదేశపు మొట్టమొదటి ఇంటరాక్టివ్ ఓటీటీ ఛానెల్‌ని అందుబాటులోకి తీసుకుని రావడానికి విజ్ఞాన్ ప్రసార్ సిద్ధంగా ఉందని అన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌తో కుదిరిన సహకారం గణితం, సాంకేతిక, ఇంజనీరింగ్, శాస్త్ర అంశాల వినియోగం మరియు ఇంటరాక్టివిటీ అంశాలపై పాఠశాలలకు ప్రయోజనం కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంగేజ్ విత్ సైన్స్ బ్రాండ్ అంబాసిడర్ శ్రీ శర్మాన్ జోషి, కూడా హాజరయ్యారు.

నోయెడా అంతర్జాతీయ విమానాశ్రయానికి నవంబర్ 25 న శంకుస్థాపన చేయనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 23:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ 2021 నవంబర్ 25 న మధ్యాహ్నం ఒంటి గంట వేళ లో ఉత్తర్ప్రదేశ్ లో నోయెడా ఇంటర్ నేశనల్ ఎయర్ పోర్ట్ (ఎన్ఐఎ) కు గౌతమ్ బుద్ధ నగర్ పరిధిలోని జేవర్ లో శంకుస్థాపన చేయనున్నారు. దీనితోఉత్తర్ ప్రదేశ్ భారతదేశం లో అయిదు అంతర్జాతీయ విమానాశ్రయాల ను కలిగి ఉండేటటువంటిఒకే రాష్ట్రం కానున్నది.

సంధానాన్ని పెంపొందించడం తోపాటు విమానయాన రంగాన్ని రాబోయే కాలం అవసరాల ను నెరవేర్చే విధం గా తీర్చిదిద్దే దిశలో ప్రధాన మంత్రి యొక్క దార్శనికత కు అనుగుణం గా ఈ విమానాశ్రయాన్ని అభివృద్ధిపరచడం జరుగనుంది. ఈ భవ్యమైన దృష్టి కోణం తాలూకు ప్రత్యేకమైనశ్రద్ధ ఉత్తర్ ప్రదేశ్ పైన ఉంది. ఉత్తర్ ప్రదేశ్ లో ఇటీవల కుశీనగర్ విమానాశ్రయం ప్రారంభంజరిగింది. మరో పక్క అయోధ్య లో ఓ అంతర్జాతీయవిమానాశ్రయం నిర్మాణ పనులు కొనసాగుతూ ఉన్నాయి. వీటితో పాటు ఈ రాష్ట్రం లో అనేకకొత్త అంతర్జాతీయ విమానాశ్రయాల ను అభివృద్ధి చేయడం జరుగుతోంది.

దిల్లీ ఎన్ సిఆర్ ప్రాంతం లోరూపుదిద్దుకోబోయే రెండో అంతర్జాతీయ విమానాశ్రయం గా ఈ విమానాశ్రయం ఉంటుంది. దీని తో ఐజిఐ ఎయర్ పోర్ట్ పై ఒత్తిడి ని తగ్గించడం లో సహాయం లభిస్తుంది. ఇది వ్యూహాత్మకం గా కొలువుదీరినటువంటిది. దిల్లీ, నోయెడా, గాజియాబాద్, అలీగఢ్, ఆగ్ రా, ఫరీదాబాద్ లతో సహా పట్టణప్రాంత ప్రజలకు, పరిసర ప్రాంతాల కు సేవల ను అందించగలుగుతుంది.

ఈ విమానాశ్రయం ఉత్తర భారతదేశంతాలూకు లాజిస్టిక్స్ పరమైన ప్రవేశద్వారం కానున్నది. ఇదితన విస్తృత పరిమాణం, సామర్థ్యం ల కారణం గా ఉత్తర్ప్రదేశ్ ను ఒక వేలు మలుపు తిప్పివేయగలుగుతుంది. అదిప్రపంచానికి ఉత్తర్ ప్రదేశ్ యొక్క సామర్థ్యాన్ని గురించి చాటి చెబుతుంది. అంతేకాకుండా రాష్ట్రాన్నిగ్లోబల్ లాజిస్టిక్స్ మేప్ లో నిలబెట్టడం లో తోడ్పడనుంది. మొట్టమొదటిసారి గా భారతదేశం లో ఒక ఇంటిగ్రేటెడ్ మల్టి మాడల్ కార్గో హబ్ కలిగినటువంటిఒక విమానాశ్రయానికి రూపు దిద్దడమైంది. అక్కడ లాజిస్టిక్సుం బంధి ఖర్చులను మరియు సమయాన్ని తగ్గించడం పైన పూర్తి శ్రద్ధ ను వహించడం జరుగనున్నది. డెడికేటెడ్ కార్గో టర్మినల్ కు 20లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉంటుంది. ఈసామర్థ్యాన్ని పెంచి 80లక్షల మెట్రిక్ టన్నుల కు విస్తరించడం జరుగుతుంది. పారిశ్రామిక ఉత్పత్తుల కునిరంతరాయ రాకపోక ల సౌకర్యాన్ని కలుగజేయడం ద్వారా ఈవిమానాశ్రయం ఈ ప్రాంతం లోకి పెద్ద ఎత్తున పెట్టుబడుల ను ఆకర్శించడం లోను, పారిశ్రామిక వృద్ధి గతి ని పెంచడం లోను, స్థానికఉత్పత్తుల ను జాతీయ బజారుల కు, అంతర్జాతీయబజారుల కు చేరవేయడం లోను ఒక కీలక పాత్ర ను పోషించనుంది. దీనితో కొత్త వాణిజ్య సంస్థల కు మరిన్ని అవకాశాలలభిస్తాయి. భారీ సంఖ్య లో ఉద్యోగ అవకాశాలు సైతం ఏర్పడుతాయి.

ఈ విమానాశ్రయం ఒక గ్రౌండ్ ట్రాన్స్ పోర్టేశన్ సెంటర్ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. దానిలో ఒక మల్టి- మాడల్ ట్రాన్సిట్ హబ్ యే కాకుండా మెట్రో, హై-స్పీడ్ రైల్ వే తాలూకు స్టేశన్ లు ఉంటాయి; టాక్సీ సేవ లు, బస్సు సేవ లు, ప్రైవేటు వాహనాల ను నిలిపి ఉంచేందుకు సదుపాయం వంటివి ఉంటాయి. ఈ విధం గా విమానాశ్రయంరోడ్డు, రైలు, మెట్రో ల తో నేరు గా కలవడం లో యోగ్యత ను అందుకోగలదు. ఎలాంటిఇబ్బందుల కు తావు ఉండనటువంటి మెట్రో సర్వీసు ద్వారా నోయిడా ను మరియు దిల్లీ ని జోడించడం జరుగుతుంది. సమీప ప్రాంతాల లోని అన్ని ప్రముఖ మార్గాల ను, యమునా ఎక్స్ ప్రెస్- వే, వెస్ట్రన్ పెరిఫరల్ఎక్స్ ప్రెస్- వే, ఈస్టర్న్ పెరిఫరల్ఎక్స్ ప్రెస్- వే, దిల్లీ-ముంబయి ఎక్స్ప్రెస్- వే ల వంటి రాజమార్గాలు, ఇంకా ఇతర మార్గాలను కూడా ఈవిమానాశ్రయాని కి కలవడం జరుగుతుంది. ఈవిమానాశ్రయాన్ని ప్రతిపాదిత దిల్లీ-వారాణసీ హై స్పీడ్ రైల్ తో కూడా కలిపే పథకమంటూ కూడామరొక పథకం ఉంది. దీని ద్వారా దిల్లీ కిమరియు విమానాశ్రయాని కి మధ్య ప్రయాణానికి 21 నిమిషాలే పడుతుంది.

ఈ విమానాశ్రయం లో అత్యాధునికఎమ్ఆర్ఒ (మేంటనన్స్, రిపేర్, ఓవర్ హాలింగ్) సర్వీసు కూడా ఉంటుంది. విమానాశ్రయం సమానా నురూపొందించడం లో నిర్వహణ ఖర్చు లు తక్కువ గా ఉండేటట్టు, ప్రయాణికుల రాక పోక లు నిరంతరాయంగాను, వేగవంతమైనవి గాను ఉండేటట్టు తగినజాగ్రతలు తీసుకోవడం పట్ల శ్రద్ధ వహించడం జరిగింది. ఈవిమానాశ్రయం లో టర్మినల్ కు దగ్గరగానే విమానాల ను నిలిపి ఉంచే సదుపాయం ఏర్పాటుఅవుతుంది, అదే స్థానం నుంచి దేశీయ విమానాల, లేదా అంతర్జాతీయ విమానాల నిర్వహణ లో వాయు సేవలు సులభతరం గా ఉండాలన్నదే దీనిఉద్దేశ్యం గా ఉంది. ఈ కారణం గా విమానాశ్రయంలో విమానాలు త్వరగా వాటి పని లో నిమగ్నం కాగలుగుతాయి; ప్రయాణికుల కు రాక పోకలలోఎలాంటి అంతరాయాలు గాని, ఆలస్యం గాని తలెత్తవన్న మాట. ఇది భారతదేశం లోకెల్లా మొదటి నెట్జీరో ఎమిశన్స్ ఎయర్ పోర్ట్ కానున్నది. విమానాశ్రయంఒక ప్రత్యేక భూభాగాన్ని కేటాయించింది; ప్రాజెక్టు స్థలం నుంచి తొలగించే మొక్కల ను ఆప్రత్యేకమైనటువంటి భూభాగం లో ఉంచడం జరుగుతుంది. ఈ విధం గా ఆ భూమి భాగాన్ని అడవితోకూడిన పార్కు గా మలచడం జరుగుతుంది. ఎన్ఐఎ అక్కడినుంచి అన్ని మూల జంతువుల సంరక్షణ బాధ్యత ను స్వీకరిస్తుంది. విమానాశ్రయాన్నిర్మించే కాలం లో ప్రకృతి ని పరిరక్షించడం పట్ల పూర్తి శ్రద్ధ ను తీసుకోవడంజరుగుతుంది.

విమానాశ్రయం ఒకటో దశ ను 10,050 కోట్ల రూపాయల కు పైగా ఖర్చుతో అభివృద్ధి పరచడం జరుగుతుంది. ఇది 1300 హెక్టేర్ల పైగా విస్తీర్ణం లోనెలకొని ఉంది. ఒకటో దశ పూర్తి అయిన తరువాతవిమానాశ్రయం సంవత్సరం లో సుమారు గా 1.2కోట్ల మంది ప్రయాణికుల కు సేవల ను అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. మరి, ఈ విమానాశ్రయం తాలూకుపనులు 2024 వ సంవత్సరం కల్లాపూర్తి చేయాలి అని నిర్దేశించుకోవడం జరిగింది. దీనినిఅంతర్జాతీయ వేలం దారు జ్యూరిఖ్ ఎయర్ పోర్ట్ ఇంటర్ నేశనల్ ఎజి ఒక కన్ సెశనేర్ గా నిర్మించనుంది. ఒకటో దశ కు సంబంధించిన మైదాన పనులు, అంటే భూమి సేకరణ ప్రక్రియ తో పాటు ప్రభావితకుటుంబాల పునరావాసాన్ని ఈసరికే ముగించడమైంది.

బస్సులో మంటలు..45మంది సజీవ దహనం..ఏడుగురికి గాయాలు..

న్యూఢిల్లీ, నవంబర్ 23:ప్రమాదవశాత్తు లగ్జరీ బస్సులో మంటలు చెలరేగాయి..దాంతో బస్సులో ప్రయాణిస్తోన్న 45మంది సజీవ దహనం అయ్యారు..ఈ దుర్ఘటన యూరప్ లోని బల్గేరియాలో చోటు చేసుకుంది. ఈ బస్సు బల్గేరియా రాజధాని సోఫియా నుంచి టూరిస్టులతో వెళుతుండగా మంటల్లో చిక్కుకుంది. ప్రయాణిస్తున్న బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కొద్దివ్యవధిలోనే బస్సు కాలిపోయింది. ఈ ఘటనలో 45 మంది మరణించగా, ఏడుగురు గాయాలతో బయటపడ్డారు. చనిపోయిన వారిలో 12 మంది చిన్నారులు ఉండడం అందరినీ కలచివేసింది. మృతదేహాలు ఏమాత్రం గుర్తించలేని విధంగా బూడిదగా మారాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

శిఖరాగ్రత సమావేశంలో ప్రధానమంత్రి చేసిన వాగ్దానానికి మనందరం కట్టుబడి ఉండాలన్న నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, నవంబర్ 23:నికర సున్నా ఉద్గారాలు లేదా కర్బన తటస్త దేశంగా 2070 నాటికి అవతరించడానికి ఇటీవల సిఒపి-26 శిఖరాగ్రత సమావేశంలో ప్రధానమంత్రి చేసిన వాగ్దానానికి మనందరం కట్టుబడి ఉండాలని కేంద్ర రహదారి రవాణా, హైవేల మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్ఏ 75, సాధికార భారత్ రేపటి కోసం నేడు అనన ఇతివృత్తంపై జరిగిన ఐసిసి ఎఐఐఎం వార్షిక సమావేశంలో మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతికతను, ఆవిష్కరణలను, డిజిటలైజేషన్‌ను ఉపయోగించడం అన్నది దేశంలో కలుపుకుపోయే, స్థిరమైన అభివృద్ధికి దారి తీస్తుందని ఆయన చెప్పారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ప్రయాణంలో, మనం ఇప్పుడు ఒక మలుపులో ఉన్నామని, మన ప్రభుత్వం రేపటి నిర్మాణం కోసం నిర్దిష్టమైన చర్చలు తీసుకుంటోందని మంత్రి అన్నారు. ఇది మరిం

వస్త్ర రంగానికి ఉపశమనం

న్యూఢిల్లీ, నవంబర్ 23: ఎంఎంఎఫ్ వస్త్ర విలువ గొలుసు వ్యవస్థలో విలోమ పన్ను విధానాన్ని తొలగించి ఏకరీతి పన్నును అమల్లోకి తేవాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో వస్త్ర రంగానికి భారీ ఉపశమనం లభిస్తుంది. ఎంఎంఎఫ్, ఎంఎంఎఫ్ నూలు, ఎంఎంఎఫ్ బట్టలు మరియు దుస్తులపై విధిస్తున్న విలోమ పన్ను విధానాన్ని రద్దు చేసి వీటిపై 12% ఏకరీతి వస్తువులు మరియు సేవల పన్ను విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్ 2022 జనవరి ఒకటవ తేదీ నుంచి అమలు లోకి వస్తుంది. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఈ రంగం మరింత అభివృద్ధి సాధించడానికి అవకాశం కలుగుతుంది. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి.

దేశంలో దుస్తులు, వస్త్రాల రంగం పన్ను సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నది. సమస్యలు ఎంతోకాలం నుంచి పెండింగ్ లో ఉన్నాయి. తొలుత అమ్మకపు పన్ను ఆ తర్వాత వ్యాట్, జీఎస్టీ సంబంధిత అంశాలు రంగాన్ని వేధించాయి. దీనితో చేతితో చేసే వస్త్రాలపై (ఎంఎంఎఫ్) విధిస్తున్న విలోమ పన్నువిధానాన్ని రద్దు చేయాలని పరిశ్రమ వర్గాలు డిమాండ్ చేశాయి. పూర్తయిన ఉత్పత్తుల విలువ కంటే ముడి పదార్థాలపై పన్ను విధించడం వల్ల రుణ భారం ఎక్కువ కావడంతో పాటు ఖర్చులు కూడా గణనీయంగా పెరిగాయి. వివిధ దశల్లో పన్ను చెల్లింపులు పేరుకుపోవడంతో పరిశ్రమ ముఖ్యమైన మూలధన పెట్టుబడి సమస్యను ఎదుర్కోవలసి వచ్చింది.

వినియోగించని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) మొత్తాన్ని రిఫండ్ రూపంలో తిరిగి పొందడానికి జీఎస్టీ చట్టంలో వెసులుబాటు కల్పించడం జరిగింది. అయితే, ఇతర సమస్యలతో పరిశ్రమ అదనపు భారాన్ని ఎదుర్కోవలసి వస్తోంది. విలోమ పన్ను విధాన(ఇన్వర్టెడ్ టాక్స్) ఈ రంగంపై ఎక్కువ పన్ను భారాన్ని మోపింది. ప్రపంచ వస్త్ర పరిశ్రమ ఎంఎంఎఫ్ కు ప్రాధాన్యత ఇస్తోంది. ఈ దశలో భారతదేశంలో ఎంఎంఎఫ్ రంగం పన్ను సంబంధిత వివిధ కారణాల వల్ల ఆశించిన రీతిలో పురోగతి సాధించడం లేదు.

ఈ నేపథ్యంలో ఎంఎంఎఫ్ పై 12% ఏకరీతి జీఎస్టీ పన్ను విధించాలన్న ప్రభుత్వ నిర్ణయం వల్ల ఎంఎంఎఫ్ రంగానికి ఈ కింది ప్రయోజనాలు కలుగుతాయి.

-ఏకరీతి 12% పన్ను రేటుతో ఎంఎంఎఫ్ వస్త్ర రంగం ప్రయోజనం పొందుతుంది, ప్రభుత్వ నిర్ణయం పెట్టుబడి మూలధన అవసరాలను తగ్గిస్తుంది. ఇది పరిశ్రమ వర్గాల భారాన్ని తగ్గిస్తుంది. ఎలాంటి విలోమం లేకుండా పన్ను విధించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని పరిశ్రమ వర్గాలు స్వాగతిస్తున్నాయి.

-జీఎస్టీ రేట్ల ఏకరూపత పన్ను విధానం వల్ల గతంలో విలోమ పన్ను వ్యవస్థ కారణంగా పేరుకుపోయిన ఐటీసీ సమస్యలు పరిష్కారం అవుతాయి.

- డైయింగ్, ప్రింటింగ్ సేవలపై సంబంధించిన ఏకరూపత 12% జీఎస్టీ విధించాలన్న ప్రభుత్వ నిర్ణయం వల్ల వినియోగించని ఐటీసీని తిరిగి పొందే సౌకర్యం పరిశ్రమకు కలుగుతుంది. దీనివల్ల పరిశ్రమకు ప్రయోజనం కలుగుతుంది.

-ఎంఎంఎఫ్ ఉత్పత్తులలో గణనీయమైన భాగం ఎగుమతి అవుతాయి. దీనితో ఇది వరకు ఉన్న ఐటీసీని నగదు రూపంలో తిరిగి పొందడానికి ఎక్కువ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. ముడి పదార్థాలపై విధిస్తున్న పన్ను రీఫండ్ చేయబడుతుంది, దీనితో తయారైన ఉత్పత్తుల (ఎగుమతులు)పై ఎటువంటి పన్ను ఉండదు. ఉత్పత్తి వ్యయం తగ్గడంతో ఎగుమతులను ఎక్కువ చేయడానికి వీలవుతుంది.

-ఏకరీతి 12%జీఎస్టీ విధానం అమలులోకి వచ్చిన తరువాత భారీగా పేరుకుపోయిన ఐటీసీ నిధులను దశలవారీగా నగదుగా పొందడానికి వీలు కలుగుతుంది.

దేశంలో అమలులో ఉన్న పన్ను విధానానికి లోబడి వస్త్రాలపై విధించే భిన్నమైన పన్ను రేట్లు సమస్యలను సృష్టిస్తాయి. సుల పన్ను భంగా గుర్తించడం సాధ్యం కాని ఎంఎంఎఫ్ ఉత్పత్తులపై విభిన్న పన్ను విధించడం సమంజసం కాదు. దీనికి ఏకరీతి రేటు అవసరం. ఏకరీతి రేటు పన్ను విధానాన్ని సులభతరం చేస్తుంది. దీనివల్ల వస్త్ర రంగంలో విలువ జోడింపు సమస్య పరిష్కారం అవుతుంది. విలోమ పన్ను వ్యవస్థ వల్ల ఏర్పడిన అన్ని సమస్యలను ఏకరీతి పన్ను విధానం పరిష్కరించి పన్నులపై వస్త్ర రంగానికి స్పష్టత వస్తుంది.

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలకు టీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్లు

మహబూబ్‌నగర్, నవంబర్ 23: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలకు టీఆర్ఎస్ అభ్యర్థులు కూచకుళ్ల దామోదర్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేశారు.

కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంపీ రాములు, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల, రాజేందర్ రెడ్డి, అబ్రహం, ఎమ్మెల్సీలు వాణీ దేవి, జనార్దన్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్లు సరిత, వనజ, పద్మావతి, స్వర్ణమ్మ, లోకనాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది కలగొద్దు..!

-కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి.

-జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

సంగారెడ్డి, నవంబర్ 23(నేటినిజం ప్రతినిధి) జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశించారు.

మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా సంగారెడ్డి మండలం పసల్ వాది, చౌట కూర్ మండలం శివంపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోళ్ళ విషయమై రైతులను ఆరా తీశారు. కొనుగోలు కేంద్రం లోని ధాన్యం నాణ్యత ప్రమాణాలను, తేమ శాతాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలు ట్యాబ్ లో నమోదు చేస్తున్న వివరాలను, ధాన్యం నాణ్యత ప్రమాణాలను ఏ విధంగా నిర్ధారిస్తుంది కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే తూకం చేసి,వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.

మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే దింపుకొని రసీదులు ఇవ్వాలని మిల్లర్లకు సూచించారు.ట్యాబ్ ఎంట్రీ, తూకం చేయడంలో జాప్యం చేయరాదన్నారు. జాప్యం చేసినట్లయితే సంబంధిత ఇన్చార్జి లపై చర్యలు తీసుకుంటామన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి 72 గంటల్లో చెల్లింపులు జరగాలని తెలిపారు.కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు.రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకు వచ్చేటప్పుడు నిర్ధారించిన నాణ్యతా ప్రమాణాల మేరకు తేమ శాతం చూసుకొని తేవాలన్నారు.అకాల వర్షాలతో ధాన్యం తడిసి పోకుండా రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తో పాటు తాడి పత్రీ/టార్పాలిన్ కవర్లను తెచ్చుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు విషయమై రైతులు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దన్నారు. రైతులు తమ ఫోన్ నెంబర్ కు ఆధార్ అనుసంధానం చేసుకోవాలన్నారు.రైతు బంధు డాటాలో నమోదు కాని , పంట వివరాలు తప్పుగా నమోదైన రైతుల నుండీ ధాన్యం కొనుగోలు చేస్తారని ఆయన తెలిపారు.

కొనుగోలు కేంద్రానికి వచ్చిన తర్వాత రైతులు తమ ఆధార్ కార్డుకు లింక్ ఐన ఫోన్ నెంబరుకు వచ్చే ఓటిపి నెంబర్ ను కొనుగోలు కేంద్రం ఇంచార్జీ కి తెలియజేయాలన్నారు.కొనుగోలు ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా రైతులు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు, రైతులు ఉన్నారు.

ఇస్రో ఆధ్వర్యంలో ఫ్యూచరిస్టిక్ మరియు డిస్ట్రప్టివ్ టెక్నాలజీస్ ప్రదర్శించబడే 5-రోజుల టెక్నాలజీ కాన్క్లేవ్-2021

న్యూఢిల్లీ, నవంబర్ 23:కేంద్ర సైన్స్ ఉ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత); ఎర్త్ సైన్సెస్ సహాయమంత్రి (స్వతంత్ర బాధ్యత) ; ఎంవోఎస్ పిఎంఓ, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ మరియు స్పేస్ డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు ఇస్రో 5-రోజుల టెక్నాలజీ కాన్క్లేవ్-2021ని ప్రారంభించారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ద్వారా అభివృద్ధి చేయబోయే భవిష్యత్తు మరియు ఆధునిక సాంకేతికతలను హైలైట్ చేశారు. ఇస్రో ఆధ్వర్యంలో డైరెక్టరేట్ ఆఫ్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఉ ఇన్నోవేషన్ (డిటిడిఐఎ) ఈ కాన్క్లేవ్‌ను నిర్వహిస్తోంది.

కాన్క్లేవ్‌ను ఉద్దేశించి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ " ఇస్రో హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న డైరెక్టరేట్ ఆఫ్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఉ ఇన్నోవేషన్ (డిటిడిఐఎ) పరిశ్రమ, ఇన్నోవేటర్లు మరియు పరిశోధన మరియు ఆర్ అండ్ డి కోసం అకాడెమియాకు ఒక ముఖ్యమైన సాధనమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అంతరిక్ష సాంకేతికతకు విశేష ప్రోత్సాహం అందిస్తున్నారని, 70 ఏళ్లలో తొలిసారిగా ప్రయివేటు భాగస్వామ్యంతో భారత్‌ను పోటీతత్వ స్పేస్ మార్కెట్‌గా మార్చేందుకు ఈ రంగాన్ని అన్‌లాక్ చేశారన్నారు.కొన్ని ఫ్యూచరిస్టిక్ మరియు డిస్ట్రప్టివ్ టెక్నాలజీల గురించి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ " శాటిలైట్ ఆధారిత క్వాంటం కమ్యూనికేషన్ అభివృద్ధి దేశ కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌కు పరతులు లేని డేటా భద్రతను అనుమతిస్తుంది. అహ్మదాబాద్‌లో ఇస్రో 300 మీటర్ల దూరంలోని ఖాళీ స్థలంలో క్వాంటం కమ్యూనికేషన్‌ను ఇటీవల ప్రదర్శించడం శాటిలైట్ ఆధారిత క్వాంటం కమ్యూనికేషన్ అభివృద్ధికి ఒక ప్రధాన మైలురాయి. దీనిని మన దేశం సమీప భవిష్యత్తులో ప్రదర్శించడానికి ప్రయత్నిస్తోందని" అన్నారు. ప్రతి ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీకి సంభావ్య స్పిన్-ఆఫ్ అప్లికేషన్‌లు ఉన్నాయని, ప్రతి పౌరుడి జీవితాన్ని స్పృశించే కేంద్రీకృత ప్రాంతాలు మరియు ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలలో వీటిని తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన సూచించారు.

ఇస్రో తన వివిధ ఉపగ్రహ మిషన్లు మరియు భూ-ఆధారిత వ్యవస్థల నుండి అపారమైన డేటాను ఉత్పత్తి చేస్తున్నందున పెట్టుబడి యొక్క మరొక రంగంగా బిగ్ డేటా అనలిటిక్స్‌ను ఎంచుకున్నందుకు మంత్రి ఇస్రోను అభినందించారు. ఇస్రో తన మేధోపరమైన మరియు ఆర్థిక వనరుల పరంగా పెట్టుబడి పెట్టడం వల్ల అంతరిక్ష రంగానికి భవిష్యత్ సాంకేతికతలు పుష్కలంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ మెషిన్ లెర్నింగ్, స్పేస్ డెబ్రిస్, గ్లోబల్ క్లైమేట్ స్టడీ, స్పేస్‌కి కాస్ట్ ఎఫెక్టివ్ టెక్నాలజీ యాక్సెస్, స్పేస్ సిస్టమ్స్ కోసం కాంపోనెంట్స్ ఉ పార్ట్‌ల స్వదేశీ తయారీ, గ్రీన్ ప్రొపెల్లెంట్స్ వంటి థ్రస్ట్ రంగాలపై దృష్టి సారించాలని ఆయన శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి దార్శనికత అయిన 'ఆత్మనిర్భర్ భారత్' మిషన్‌ను సాధించడానికి ఇస్రో భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాల వినియోగాన్ని విస్తరించడానికి యంత్రాంగాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

అంతరిక్ష సంస్కరణల అనంతర కాలంలో అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞాన స్వరూపం మారిపోయిందని, వినూత్న సాంకేతికతలకు పరిశోధన మరియు అభివృద్ధితో పాటు భవిష్యత్ సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యాన్ని తప్పనిసరిగా ప్రారంభించాలని డాక్టర్ జితేంద్ర సింగ్ నొక్కిచెప్పారు. సమ్మిళిత అభివృద్ధికి ప్రయత్నాల సినర్జీని తీసుకురావాలని మరియు శక్తివంతమైన ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సహకారం అందించాలని మరియు అంతరిక్ష రంగానికి గేమ్ ఛేంజర్‌లుగా మారనున్న భవిష్యత్ సాంకేతికతల నుండి అవకాశాన్ని పొందాలని ఆయన ఇస్రోను కోరారు.

ఇస్రో చేపడుతున్న భవిష్యత్ సాంకేతికతలలో క్వాంటం రాడార్, సెల్ఫ్-ఈటింగ్ రాకెట్, సెల్ఫ్-హీలింగ్ స్పేస్‌క్రాఫ్ట్ మరియు స్పేస్ వెహికల్, సెల్ఫ్ డిస్ట్రాక్టివ్ శాటిలైట్‌లు, ఫోటాన్ థ్రస్టర్, స్పేస్-బేస్డ్-సోలార్-పవర్ , వ్యవసాయం, ల్యాండ్ యూజ్ ల్యాండ్ కవర్ నుండి గ్రహాల మరియు లోతైన అంతరిక్ష అన్వేషణ వరకు ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నమూనాల వంటివి ఉన్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్‌దే గెలుపు : మంత్రి హరీశ్‌రావు

మెదక్, నవంబర్ 22: ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీనే విజయం సాధిస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. టీఆర్ఎస్ పార్టీ బ్రహ్మాండమైన మెజార్టీతో గెలుస్తుందన్నారు. మూడో వంతు మెజార్టీ మాకే ఉందని స్పష్టం చేశారు.

రైతుల జీవితాల బాగు కోసం సీఎం కేసీఆర్ తపన పడుతుంటే మీకు రాజకీయంగా కనిపిస్తుందా అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బీజేపీ 1998 లో ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని కాకినాడలో తీర్మానం చేసింది. మరీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ తెలంగాణ ప్రజలను ఎందుకు మోసం చేస్తున్నదని ప్రశ్నించారు.

రాష్ట్రంలోని రైతుల గురించి బీజేపీ మాట్లాడడం అంటే దయ్యాలు, వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, క్రాంతి కిరణ్, భూపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆ రెండు ఎమ్మెల్సీ స్థానాలు మేమే గెలుస్తాం : మంత్రి కొప్పుల

కరీంనగర్ నవంబర్ 23::(నేటినిజం ప్రతినిధి): స్థానిక సంస్థ ఎమ్మెల్సీ స్థానాలకు టీఆర్ఎస్ అభ్యర్థులు టి భానుప్రసాద్ రావు, ఎల్ రమణ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేశారు. అంతకు ముందు కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సమావేశమయ్యారు.

ఇద్దరు అభ్యర్థుల నామినేషన్ ఫారాలు ఇక్కడే ప్రిపేర్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మీడియాతో మాట్లాడుతూ..ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలను తమ పార్టీ గెలుచుకుంటుందన్నారు. జిల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు 1,326 ఓట్లు ఉండగా ఇందులో 996 మంది టీఆర్ఎస్ కు చెందిన వారే ఉన్నారని అన్నారు.

21 ఏళ్లలో టీఆర్ఎస్ అనేక ఉద్యమాలు చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని పేర్కొన్నారు.

ఈ ఎన్నికల్లో కలిసి కట్టుగా పని చేసి కేసీఆర్ ఆశీర్వదించి పంపిన భానుప్రసాద్ రావు, ఎల్ రమణ గెలుపుకు కృషి చేయాలని మంత్రి కొప్పుల కోరారు. అనంతరం భానుప్రసాద్, రమణలతో కలిసి నామినేషన్ వేసేందుకు వెళ్లారు.

ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలన్న కలెక్టర్ కృష్ణ ఆదిత్య

వరంగల్, నవంబర్ 23:ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉండాలని, ఫైళ్ళ నిర్వహణ అత్యంత పారదర్శకంగా నిర్వహించి క్రమపద్ధతిలో భద్రపరచాలని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈరోజు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న పరిపాలనా విభాగంతో పాటు కలెక్టర్ పేషీ, తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా సిబ్బంది, అధికారులందరూ సమయపాలన పాటించాలని, ఆన్ లైన్ లో అటెండెన్స్ నమోదు చేయాలని, రెవిన్యూ ఫైల్స్ నిర్వహణ ప్రతి ఫైలుకు క్రమశిక్షణగా స్కాన్ చేసి భద్రపరచాలని, రికార్డ్ రూమ్ సరిగా మెయింటెన్ చేయాలని అధికారులు, సిబ్బంది టేబుల్స్ పై ఏ ఒక్క ఫైలు పెండింగ్ లో పెట్టొద్దన్నారు.

ఆయా శాఖలపై అధికారులు, సిబ్బంది ఆన్ లైన్ అటెండెన్స్ సరిగా వేస్తున్నారో లేదో ప్రతిరోజూ పరిశీలించాలన్నారు. సంబంధిత నివేదికలను తనకు తెలియజేయాలన్నారు. ప్రతి ఒక్క అధికారి సిబ్బంది తన విధి నిర్వహణలో కర్తవ్య బాధ్యతను క్రమశిక్షణగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు తహశీల్దార్ మధుర కవి సత్యనారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యునెస్కో-ఏబీయు పీస్ మీడియా అవార్డ్స్ 2021 - దూరదర్శన్ మరియు ఆల్ ఇండియా రేడియోకు అవార్డులు

న్యూఢిల్లీ, నవంబర్ 23:మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఇటీవల జరిగిన ఏబీయు- యునెస్కో పీస్ మీడియా అవార్డ్స్ 2021లో ప్రసార భారతి తన గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. నాణ్యమైన కంటెంట్ క్రియేషన్‌లో ప్రసార భారతి యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన అద్భుతమైన ఫీట్‌లో దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో నిర్మించిన టీవీ మరియు రేడియో షోలకు వరుసగా పలు అవార్డులు లభించాయి. దూరదర్శన్ ప్రోగ్రాం 'డీఫినిట్లీ లీడింగ్ ది వే' 'లివింగ్ వెల్ విత్ సూపర్ డైవర్సిటీ' విభాగంలో తన అవార్డును గెలుచుకోగా, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రాం 'లివింగ్ ఆన్ ద ఎడ్జ్ ? ది కోస్టల్ లైవ్స్ 'ఎతికల్ ఉ సస్టైనబుల్ రిలేషన్ షిప్ విత్ నేచర్ విభాగంలో మరో అవార్డును గెలుచుకుంది. 'టుగెదర్ ఫర్ పీస్' (టి4పి) చొరవ కింద ఆసియా పసిఫిక్ బ్రాడ్‌కాస్టింగ్ యూనియన్ (ఏబీయు) సహకారంతో యునెస్కో ఈ అవార్డులను అందించింది. నవంబర్ 17, 2021న మలేషియా దేశంలోని కౌలాలంపూర్‌లో అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. 5 ఖండాల్లోని 33 దేశాల నుండి వందకు పైగా వ్యక్తులు మరియు సంఘాల నుంచి స్ఫూర్తిదాయకమైన కథనాలు అవార్డుల కోసం పోటీకి వచ్చాయి. రేడియో, టీవీ మరియు డిజిటల్ ప్లాట్‌ఫాంల కోసం పోటీ తెరవబడింది. కార్యక్రమంలో ముందుకు వచ్చిన 'డీఈఏఫినెట్లీ లీడింగ్ ది వార్' ప్రత్యేక సామర్థ్యం ఉన్న పిల్లల స్ఫూర్తిదాయకమైన ప్రయాణం గురించి రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ యొక్క ఉద్దేశ్యం ప్రత్యేక సామర్థ్యం గల వ్యక్తులను వారి జీవితాన్ని గౌరవంగా జీవించేలా ప్రేరేపించడం. ఈ డాక్యుమెంటరీని శ్రీ ప్రదీప్ అగ్నిహోత్రి, ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్, దూరదర్శన్, ఢిల్లీ నిర్మించి మరియు దర్శకత్వం వహించారు. ఆల్ ఇండియా రేడియో సిరీస్ 'లివింగ్ ఆన్ ది ఎడ్జ్ ? ది కోస్టల్ లైవ్స్' బంగాళా ఖాతం ఒడ్డున ఉన్న తీరప్రాంత పట్టణమైన విశాఖపట్నంలో అంచున నివసిస్తున్న మత్స్యకారులు వారి సంఘాల జీవితాన్ని అన్వేషిస్తుంది. ఈ కార్యక్రమాన్ని ఢిల్లీలోని ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి మోనికా గులాటి రూపొందించి, నిర్మించారు. ఏబీయు-యునెస్కో టీ4పీ మీడియా అవార్డులు మానవ మనస్సులలో సానుకూల శాంతిని పెంపొందించడానికి స్వతంత్ర, నైతిక జర్నలిజం మరియు పౌరులలో మీడియా అక్షరాస్యత యొక్క కీలక పాత్రను హైలైట్ చేస్తూ ప్రోత్సహిస్తాయి.

సానుకూల శాంతి అంటే ఘర్షణలు మరియు యుద్ధం లేకపోవడం మాత్రమే కాదు, పర్యావరణంతో గౌరవప్రదమైన మరియు స్థిరమైన సంబంధాలను కలిగి ఉన్న సమానమైన మరియు న్యాయమైన సమాజాల కోసం ప్రయత్నించడం. ఈ అవార్డులు వినూత్నమైన మరియు సృజనాత్మక కంటెంట్‌ను గౌరవిస్తాయి, ఇది సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో మరియు కోవిడ్-19 మహమ్మారి నుండి మెరుగైన పునరుద్ధరణలో ఆవశ్యకతను పెంచే సానుకూల శాంతిని నెలకొల్పడానికి ఉత్తమ అభ్యాసాల గురించి ప్రేక్షకులకు తెలియజేసి అవగాహన కల్పిస్తుంది.

ఈ నెల 26న పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో రాజ్యాంగ దినోత్సవం

న్యూఢిల్లీ, నవంబర్ 23:: ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించనున్నట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 26న ఉదయం 11 గంటలకు సెంట్రల్ హాల్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికను చదవడానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని, అందరూ తప్పనిసరిగా కొవిడ్ నిబంధనలు పాటించాలని మంత్రి జోషి పిలుపునిచ్చారు.

రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో సామాన్య పౌరులంతా పాలుపంచుకునేందుకుగాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా రెండు పోర్టల్‌లను రూపొందించిందని మంత్రి జోషి తెలిపారు. కాగా, ఆంగ్లంతోపాటు రాజ్యాంగంలో గుర్తించిన 23 భాషలలో రాజ్యాంగ ప్రవేశిక పఠనం కోసం కేంద్రం ఒక పోర్టల్‌ను అభివృద్ధి చేసింది. రాజ్యాంగంపై ఆన్‌లైన్ క్విజ్ నిర్వహణ కోసం మరో పోర్టల్‌ను రూపొందించింది. దేశ పౌరులు ఎక్కడినుంచైనా ఈ కార్యక్రమాల్లో పాల్గొని సర్టిఫికెట్లు పొందవచ్చని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ స్పష్టంచేసింది.

ఆశా కార్యకర్తలకు జియో సిమ్ పంపిణీ..!

సంగారెడ్డి, నవంబర్ 23 (నేటినిజం ప్రతినిధి) వివిధ ఆరోగ్య కార్యక్రమాలన్నింటినీ జిల్లా వ్యాప్తంగా ప్రజలకు చేర్చాల్సిన బాధ్యత ఆశా కార్యకర్తలపై ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గాయత్రీదేవి పేర్కొన్నారు.

మంగళవారం జిల్లా కేంద్రంలోని యు పి హెచ్ సి ఇందిరా నగర్, మార్వ్ నగర్ ఆశా కార్యకర్తలకు జియో సిమ్ లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ లో జరిగే అన్ని ఆరోగ్య కార్యక్రమాలను ఆన్లైన్ చేస్తున్న దృష్ట్యా ప్రభుత్వ నిర్ణయం మేరకు జిల్లాలోని ఆశా కార్యకర్తలకు జియో సిమ్ లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

జిల్లాలో జరుగుతున్న పలు ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేర్చడంతో పాటు అందుకు సంబంధించిన సమాచారాన్ని ఆన్లైన్ లో నిక్షిప్తం చేయాలన్న ఉద్దేశ్యంతో జిల్లాలో గల ఆశా కార్యకర్తలు అందరికీ సిమ్ లు పంపిణీ చేస్తున్నట్టు ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డా. శశాంక్ దేశ్పాండే, డా. ఇబ్రహీం, డిపి హెచ్ ఎన్ ఓ శ్రీమతి సుందరి,డి సి ఎం సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంసీ కోటి రెడ్డి ఎన్నిక లాంఛనమే : మంత్రి జగదీష్‌రెడ్డి

నల్లగొండ, నవంబర్ 23:: నల్లగొండ

అమరావతిని రాజధానిగా ఉంచి.. కర్నూలులో మినీ సచివాలయం పెట్టాలి: బీజేపీ ఎంపీ టీజీ వెంకటేశ్

అమరావతి, నవంబర్ 23: ఆంధ్రప్రదేశ్ రాజధాని సమస్యకు వైసీపీ ప్రభుత్వమే కారణమని, అమరావతి రైతులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎలాంటి భరోసా ఇవ్వకుండా వికేంద్రీకరణతో ముందుకు వెళ్లడం వల్లే సమస్య మొదలైందని బీజేపీ ఎంపీ టీజీ వెంకటేష్ ఆరోపించారు. మూడు రాజధానులపై మళ్లీ చట్టం చేసి కోర్టుకు వెళ్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని, అమరావతినే రాజధానిగా ఉంచి అభివృద్ధి చేయాలని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి గందరగోళంలో పరిపాలన చేస్తే రాష్ట్రం సవ్యంగా ఉండదని, రాజధానిని ముక్కలు చేయకుండా ఒక చోట సెక్రటేరియట్, మరోచోట శీతాకాల సమావేశాలు, ఇంకోచోట వేసవికాల సమావేశాలు నిర్వహిస్తే సమస్య పరిష్కారం అవుతుందని సూచించారు. తన సలహాలు వింటే ఈ విషయంలో బీజేపీని ఒప్పించే బాధ్యత తీసుకుంటానని టీజీ వెంకటేశ్ ప్రకటించారు. జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో మంగళవారం నాడు కర్నూలులో విలేకరులతో టీజీ వెంకటేష్ మాట్లాడారు.

అమరావతిని రాజధానిగా ఉంచి, కర్నూలులో వేసవి లేదా శీతాకాల రాజధాని పెట్టాలని రాయలసీమ ఐక్యవేదిక మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అశోకుడి పాలనలో కర్నూలు జిల్లాలోని జొన్నగిరి రాజధానిగా ఉండేదని, తమ ప్రాంతంలో రాజధాని ఏర్పాటు చేయాలని శ్రీకృష్ణ కమిటీకి తెలియజేశామని చెప్పారు.

వెంటనే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసి, తర్వాత హైకోర్టు కోసం ప్రయత్నం చేయాలని, లేకపోతే రెండూ పోతాయని టీజీ తెలిపారు. విశాఖలో సెక్రటేరియట్ పెడితే తమ ప్రాంతానికి దూరం అవుతుందని, అందువల్ల కర్నూలులో కూడా మినీ సచివాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, భూములు పోగొట్టుకున్న వారికి న్యాయం చేయాలని కోరారు.

బీసీలు బ్యాక్ బోన్.. కొనియాడిన జగన్..

అమరావతి, నవంబర్ 23:దేశంలో బీసీల జనాభా 52 శాతం ఉన్నా సరియైన అవకాశాలు లేవని సీఎం జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 90 ఏళ్లుగా కులపరమైన జనాభా లెక్కలు లేవన్నారు.. వెనకబాటుతనం తెలుసుకోవాలంటే లెక్కలు అవసరమని స్పష్టం చేశారు. 1931లో కులపరమైన జనాభా గణన జరిగిందని, రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత కులగణన జరగలేదన్నారు. కేంద్రానికి అనేక ప్రతిపాదనలు పంపామని గుర్తుచేశారు. కులగణన డిమాండ్‌కు తాము మద్దతు తెలుపుతున్నామన్నారు. బీసీలంటే బ్యాక్‌పర్డ్ క్లాస్ కాదన్నారు..

బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా స్వాలంభన సాధిచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రెండున్నరేళ్లలో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. బీసీ కులగణన జరిగితే మరింత వెసులుబాటు కలుగుతుందని అన్నారు. కులగణన చేయాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు. టీడీపీ పాలనలో రాజ్యసభకు ఒక్క బీసీని కూడా పంపిచలేదని జగన్ అన్నారు. నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 67 శాతం ఇచ్చామని చెప్పారు. జడ్పీ ఛైర్మన్ పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 69 శాతం ఇచ్చామని చెప్పారు. 13 మేయర్ పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 92 శాతం ఇచ్చామన్నారు. ప్రభుత్వ కార్పొరేషన్లలో 137 నామినేటెడ్ ఛైర్మన్ల పదవుల్లో బీసీలకు 53 ఇచ్చామని వెల్లడించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తాం : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

ఆదిలాబాద్, నవంబర్ 23:: ఉమ్మడి ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాన్ని టీఆర్ఎస్ భారీ మెజార్టీతో కైవసం చేసుకుంటుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. మంగళవారం టీఆర్ఎస్ అభ్యర్థి దండె విఠల్ నామినేషన్ వేసిన అనంతరం మంత్రి మాట్లాడారు.

ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థలకు టీఆర్ఎస్ ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని కాంగ్రెస్, బీజేపీలు తమ అభ్యర్థులను నిలబెట్టే అవకాశం లేదన్నారు.

ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గాల వారీగా రెండు రోజుల్లో కార్యాచరణ రూపొందించి విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. నామినేషన్ కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా టీఆర్ఎస్ శ్రేణులు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ పురాణం సతీష్, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు జడ్పీ చైర్మన్ లు, ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అమెరికాలో నిండిపోతున్న ఐసీయూ బెడ్స్.. మళ్లీ కరోనా పంజా

మిన్నసొట్టా, నవంబర్ 23:: అమెరికాలో కోవిడ్ బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. అక్కడ ఇంకా ఆ వైరస్ పెను ప్రభావం చూపిస్తూనే ఉంది. దేశవ్యాప్తంగా హాస్పిటళ్లలో ఉన్న ఇంటెన్సివ్ కేర్ బెడ్స్ త్వరత్వరగా నిండిపోతున్నాయి. దీంతో మళ్లీ అమెరికాలో కరోనా భయం పట్టుకున్నది. కోవిడ్ సోకిన, అనుమానిత రోగులు.. ఐసీయూ బెడ్స్ కోసం ఆపసోపాలు పడుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే 15 రాష్ట్రాల్లో ఇప్పుడు ఐసీయూ బెడ్స్‌కు ఎక్కువ డిమాండ్ ఉన్నట్లు ఆరోగ్య, మానవ సేవల శాఖ తెలిపింది. మిన్నసొట్టా, కొలరాడో, మిచిగన్‌లో 37, 41, 34 శాతం ఐసీయూ బెడ్స్ నిండుకున్నాయి. కరోనా పేషెంట్లతో ఆస్పిటళ్లు ఫుల్‌కావడంతో ఇతర వ్యాధులతో బాధపడేవారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. వాషింగ్టన్ యూనివర్సిటీ హాస్పిటల్‌లో ఫిజిషియన్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రొఫెసర్ అలీ మోకాదా తెలిపారు. వ్యాక్సినేట్ కానివాళ్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు ఆయన చెప్పారు.

అమెరికాలో ఇప్పటికీ రోజూ సగటున వెయ్యి మంది కరోనాతో మరణిస్తున్నారు. గత మూడు నెలల నుంచి ఇదే సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. మరణాల సంఖ్య పెరిగిందంటే.. ఇన్‌ఫెక్షన్ పెరిగినట్టే అని డాక్టర్లు చెబుతున్నారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ నెమ్మదిగా ఉన్న కారణంగా మళ్లీ కేసులు పెరుగుతున్నట్లు అనుమానం వ్యక్తం అవుతోంది. మిచిగన్‌లో 54 శాతం వ్యాక్సినేట్ అయ్యారు. కొలరాడో, మిన్నసొట్టాలో జాతీయ సగటుకు సమానంగా ఉన్నారు. న్యూయార్క్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పాజిటివ్ రేటు 8 శాతం పెరిగింది. సీడీసీ కోవిడ్ నెట్ సర్వియలెన్స్ రిపోర్ట్ ప్రకారం కూడా వ్యాక్సిన్ వేసుకోని వారే ఎక్కువగా ఆస్పత్రి పాలవుతున్నారు. న్యూజెర్సీలోనూ ఐసీయూ బెడ్స్ లో చేరుతున్నవారి సంఖ్య 24 శాతం పెరిగింది.

రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడాన్ని స్వాగతించిన కాంగ్రెస్ నేత భట్టి

హైదరాబాద్ , నవంబర్ 23: వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన ఉద్యమంలో అమరులైన రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించడాన్ని కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క స్వాగతించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి రూ.3 లక్షలు ప్రకటించి ఆర్థికంగా అండగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. రైతుల పోరాటం వల్లే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి చట్టాల రద్దు నిర్ణయం తీసుకుందని తెలి పారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ఆ చట్టాలను రద్దు చేస్తూ పార్లమెంటులో నిర్ణయ ం తీసుకోవాలని డిమాండ్ కేంద్రాన్ని చేశారు.

సింగోటం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో మంత్రి తలసాని పూజలు

నాగర్‌కర్నూల్,నవంబర్ 23:: కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సింగోటం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తలసాని కుటుంబ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శన అనంతరం మంత్రి తలసానికి అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సింగోటం గ్రామ సర్పంచ్ తో పాటు పలువురు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కల్తీ టీ పొడి గుట్టు రట్టు

సూర్యాపేట, నవంబర్ 23: పెద్ద ఎత్తున కల్తీ టీ పొడిని విక్రయిస్తున్న ముఠా గుట్టును సీసీఎస్, పట్టణ పోలీసులు రట్టు చేశారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో ఎస్పీ ఎస్ రాజేంద్రప్రసాద్ వివరాలను వెల్లడించారు.

సూర్యాపేట పట్టణంలో ప్రాణాంతకమైన కల్తీ టీ పొడి విక్రయిస్తున్నారనే సమాచారంతో పోలీసులు మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టారన్నారు. సూర్యాపేట పట్టణంతో పాటు ఏపీలోని విజయవాడ, రాజమండ్రి, రావులపాలెంలలో దాడులు చేసి నకిలీ టీ పొడి విక్రయిస్తున్న ముఠా గుట్టును రట్టు చేశారని ఎస్పీ తెలిపారు.

45.5 క్వింటాళ్ల కల్తీ టీపొడిని, ప్రాణాంతకమైన టార్టాజిన్ రసాయన రంగు పొడిని కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ సుమారు రూ. 22.5 లక్షలు ఉంటుందన్నారు. సూర్యాపేట పట్టణంలో ఈ దందా చేస్తున్న రాచకొండ అనిల్, పోకల రమేష్, బూర్ల వినయ్ కుమార్, ఏపీలోని తూర్పు గోదావరి జిల్లా రావులపాలెంకు చెందిన సర్వేమ శ్రీనివాస్, రాజమండ్రికి చెందిన కృష్ణ చైతన్య, జగన్నాథం, వెంకటరెడ్డి విజయవాడకు చెందిన కామేశ్వరరావును అరెస్ట్ చేశామన్నారు.

నిందితుల వద్ద నుంచి రెండు కార్లు, 15 సెల్ ఫోన్లు, పాత్రలు, గ్యాస్ సిలిండర్ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ దాడుల్లో కీలక పాత్ర పోషించిన సీపీఎస్ సీఐ నర్సింహా, సిబ్బంది, పట్టణ సీఐ ఆంజనేయులు, సిబ్బందికి అభినందనలు తెలియజేసి రివార్డులు అందజేశారు.

ప్రమాదకరమైన కల్తీ వస్తువులు ఎవరైనా అమ్మితే సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రితి రాజ్, డీఎస్పీ మోహన్ కుమార్, సీఐ లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పార్లమెంట్ హౌస్ సెంట్రల్ హాల్‌లో ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవ నిర్వహణ

న్యూఢిల్లీ, నవంబర్ 23: భారతదేశం 75 సంవత్సరాల కాలంలో సాధించిన ప్రగతి, దేశ చరిత్ర, సంస్కృతి మరియు అద్భుతమైన చరిత్రను ప్రదర్శించి స్మరించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పార్లమెంట్ హౌస్ సెంట్రల్ హాల్‌లో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు సాగుతున్నాయి. కార్యక్రమ వివరాలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి మురళీధరన్, కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖ సహాయ మంత్రి డా. ఎల్. మురుగన్ మీడియాకు వివరించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 2021నవంబర్ 26 న నిర్వహించనున్న సంవిధాన్ దివస్ వివరాలను ఈరోజు (23 నవంబర్ 2021) నేషనల్ మీడియా సెంటర్‌లో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి తెలియజేశారు.

రాష్ట్రపతి నాయకత్వంలో జరిగే ఈ కార్యక్రమాన్ని 2021 నవంబర్ 26వ తేదీ ఉదయం 11 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందని శ్రీ జోషి తెలిపారు. కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి,ప్రధానమంత్రి, స్పీకర్, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొంటారు. కార్యక్రమాన్నిసంసద్ టీవీ /డీడీ / ఇతర టీవీ ఛానెల్‌లు మరియు ఆన్‌లైన్ పోర్టళ్లు ప్రత్యక్షంగా ప్రసారం చేస్తాయి.

కార్యక్రమంలో తొలుత రాష్ట్రపతి ప్రసంగిస్తారు. ప్రసంగం తరువాత రాష్ట్రపతితో కలిసి జాతి మొత్తం రాజ్యాంగ పీఠికను చదువుతుంది.

కోవిడ్-19 నిబంధనలను పాటిస్తూ ప్రజలతో సహా ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు/ డిపార్ట్‌మెంట్‌లు, రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాలు , పాఠశాలలు/కళాశాలలు/ విశ్వవిద్యాలయాలు/సంస్థలు, బార్ కౌన్సిల్‌లు తదితర రంగాలకు చెందిన వారు తమ తమ ప్రాంతాల నుంచి రాష్ట్రపతితో కలిసి 26.11. 2021న రాజ్యాంగ పీఠిక చదువుతారు.

రేడియో/టీవీ/సామజిక మాధ్యమాలను ఉపయోగిస్తూ రాష్ట్రపతితో కలిసి రాజ్యాంగ పీఠిక చదవడానికి వివిధ రంగాలకు చెందిన వారు ముందుకు రావాలని శ్రీ జోషి పిలుపు ఇచ్చారు.

రాజ్యాంగ పీఠిక పఠన కార్యక్రమాన్ని ప్రజల కార్యక్రమంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు కార్యక్రమంలో పాల్గొనేలా చూడడానికి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ రెండు పోస్టర్లను అభివృద్ధి చేసింది. "రాజ్యాంగ పీఠిక ఆన్‌లైన్ పఠనం" లో 23 భాషలలో (22 అధికారిక భాషలు మరియు ఇంగ్లీష్) పాల్గోవడానికి, "రాజ్యాంగ ప్రజాస్వామ్యంపై ఆన్‌లైన్ క్విజ్" లలో ఎజూజీ.నితిఇ.తిని/ ఇనీనిబబితిబిబీబితినీని-టజీఎ ఎవరైనా ఎక్కడి నుంచి అయినా పాల్గొని సర్టిఫికేట్‌లను పొందవచ్చునని మంత్రి వివరించారు.

23 భాషలలో (22 అధికారిక భాషలు మరియు ఇంగ్లీష్) "రాజ్యాంగ పీఠిక చదవడానికి రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్'' ఎజూజీ.నితిఇ.తిని/ ఇనీనిబబితిబిబీబితినీని-టజీఎ 26 నవంబర్ 2021 నుంచి అందుబాటులో ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఎవరైనా ఈ పోర్టల్‌లో నమోదు చేసుకుని 23 భాషల్లో దేనిలోనైనా రాజ్యాంగ పీఠిక చదివి సర్టిఫికెట్ పొందవచ్చునని వివరించారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ జై ప్రకాష్ లఖివాల్ ఈ పోర్టల్‌లోని పీఠిక కోసం ఫ్రేమ్‌ను రూపొందించారు, దేశంలోని అన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల కళల అంశాలు ప్రతిబింబించే విధంగా దీనిని రూపొందించారు . ఈ డిజైన్ సర్టిఫికేట్‌లపై కూడా ఉంటుంది.

''రాజ్యాంగ ప్రజాస్వామ్యంపై ఆన్‌లైన్ క్విజ్'' (ఎజూజీ.నితిఇ.తిని/ ఇనీనిబబితిబిబీబితినీని-టజీఎ) పోర్టల్‌ను రాష్ట్రపతి 26 నవంబర్, 2021న సెంట్రల్ హాల్ లో ప్రారంభిస్తారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడడానికి క్విజ్ ను డిజిటల్ విధానంలో సులువైన ప్రశ్నలతో రూపొందించారు. ప్రాథమిక హక్కులు, భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అంశాలపై ఈ ప్రశ్నలు ఉంటాయి. ఎవరైనా ఈ క్విజ్‌లో పాల్గొనవచ్చు. అతని/ఆమె పేరు, టెలిఫోన్ నంబర్, వయస్సు వివరాలతో పేరును నమోదు చేసుకోవచ్చు. పాల్గొనే వారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందిస్తారు. ఒకే మొబైల్ నంబర్‌లో బహుళ రిజిస్ట్రేషన్‌లు ఉండవచ్చు. 1000 ప్రశ్నలతో కూడిన క్వశ్చన్ బ్యాంక్ ఉంటుంది. ప్రతిసారీ 5 ప్రశ్నలు వస్తాయి. వీటికి పాల్గొంటున్న వారు సమాధానం ఇవ్వవలసి ఉంటుంది. పాల్గొనేవారు అతని/ఆమె సమాధానం ఖచ్చితత్వాన్ని తనిఖీ చేసుకోవచ్చు. జ్ఞానాన్ని పరీక్షించటానికి కాకుండా భారత రాజ్యాంగం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం యొక్క ప్రాథమిక విలువలను ప్రాచుర్యం చేయాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ క్విజ్ లో పాల్గొన్న వారందరికీ సర్టిఫికేట్లను ఇస్తారు. ప్రపంచ వ్యాపితంగా అన్ని దేశాల నుంచి సీనియర్ సిటిజన్ లతో సహా ఎక్కువ మంది కార్యక్రమంలో పాల్గొనేలా చూడడానికి క్విజ్ ను హిందీ, ఇంగ్లీష్ భాషల్లో నిర్వహించడం జరుగుతుంది.

రాష్ట్రపతి, ప్రధానమంత్రి తో కలిసి ఎక్కువ మంది ప్రజలు పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో జరిగే కార్యక్రమంలో పాల్గోవాలని ప్రజలకు మంత్రి పిలుపు ఇచ్చారు. దీనికి సంబంధించిన ఫోటోలను, సర్టిఫికెట్ అందుకుంటున్న సమయంలో తీసుకునే ఫోటోలను చూజీఎలతిటష్ఠజీనిఆతిలిజీబ, ఈజీఇ.వఎనీనీఎ ఏఓఖంఎనిటతిజీ, ంలితిబిబివతీ ఏఎజూజీబితినిటతిజీ, ఎనిబబిజీణతీజీఎ ఏఎతినిబిఎనీజూజీని ట్యాగ్ చేయడం ద్వారా పంపాలని ఆయన కోరారు.

2010లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రి గుజరాత్‌లో "సంవిధాన్ గౌరవ్ యాత్ర" ను తొలిసారిగా నిర్వహించారని మంత్రి వివరించారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని 2015 నుంచి 26 నవంబర్‌ను రాజ్యాంగ దినోత్సవంగా పాటించడం జరుగుతున్నదని పేర్కొన్నారు.రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని జాతీయ కార్యక్రమంగా గుర్తించి దీనిలో పాల్గొని సర్టిఫికేట్‌లను సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ పంచుకోవాలని మంత్రి కోరారు.

కొండపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు..హైకోర్టు ఆదేశం..

అమరావతి, నవంబర్ 23:కృష్ణా జిల్లా కొండపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లకు సంబంధించిన ఎన్నికను రేపు (బుధవారం) చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. తెలుగుదేశం పార్టీ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కొండపల్లి మున్సిపల్ కమిషనర్ , రిటర్నింగ్ అధికారి, విజయవాడ ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ కోర్టుకు హాజరై వివరణ ఇచ్చారు. విచారణ అనంతరం రేపు కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించింది.

ఈ మేరకు ఎన్నిక జరిపేలా మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించాలని ఎస్ఈసీకి ఆదేశాలు జారీ చేసింది హైకోర్టు. పిటీషనర్లకు రక్షణ కల్పించాలని విజయవాడ సీపీని ఆదేశించింది. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక ఫలితం ప్రకటించకుండా వివరాలు హైకోర్టు ముందు ఉంచాలని ఆదేశిస్తూ విచారణ ఈ నెల 25కు వాయిదా వేసింది.

శాసనమండలి రద్దు తీర్మానం వెనక్కి తీసుకున్న ఏపీ ప్రభుత్వం

అమరావతి, నవంబర్ 23: ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మూడు రాజధానుల ఏర్పాటుకు సంబంధించిన బిల్లును ఉపసంహరించుకున్న వైసీపీ ప్రభుత్వం.. తాజాగా శాసనమండలి రద్దు తీర్మానాన్ని కూడా వెనక్కి తీసుకుంది. మంగళవారం నాడు ఈ ఉపసంహరణ బిల్లును ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

గతంలో శాసనమండలిని రద్దు చేయాలని చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు ఏపీ శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఈ మేరకు శాసనసభలో కొత్త తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? శాసనమండలి రద్దు తీర్మానాన్ని జనవరి 27న అసెంబ్లీలో ప్రవేశపెట్టారని, అయితే ఆ తీర్మానానికి ఇంకా కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించలేదని చెప్పారు.కేంద్రం ఆమోదం కోసం పంపిన ఆ తీర్మానం గడిచిన 22 నెలలుగా అక్కడే పెండింగ్‌లో ఉందన్నారు. దీంతో శాసనమండలి కొనసాగింపుపై సందిగ్ధత ఏర్పడిందని, ఈ పరిస్థితిని చక్కబెట్టేందుకే ప్రస్తుత నిర్ణయం తీసుకున్నామని, తద్వారా శాసనమండలిపై ఏర్పడిన సందిగ్ధత తొలగిపోతుందని బుగ్గన తెలిపారు. శాసనమండలిని యథాతథంగా కొనసాగించాలని కేందాన్ని మళ్లీ కోరుతామని పేర్కొన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com